ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5 విశాఖపట్నం జిల్లా వార్తలు
శుక్రవారం 8 ఆగస్టు 2025



▶ 'సృష్టి' కేసులో ఇద్దరు విశాఖ వైద్యులు అరెస్టు
- నిందితుల్లో ఒకరు మహిళా వైద్యురాలు ... మెయిన్ 2లో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న 'సృష్టి' ఫెర్టిలిటీ సెంటర్ కేసులో హైదరాబాద్ పోలీసులు విశాఖకు చెందిన ఇద్దరు వైద్యులను అరెస్టు చేశారు.

కేంద్ర కారాగారం అధికారులుగా పనిచేసిన 8 మందిపై విచారణ
- గుంటూరు డీఐజీకి బాధ్యతలు -8లో

మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి వేగవంతం

- వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్‌లకు కలెక్టర్ ఆదేశం
- వచ్చే నెల రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలి
- వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్. చిత్రంలో వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్లు కేఎస్ విశ్వనాథన్, కేతన్‌గార్గ్ ఉన్నారు.

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధిని వేగవంతం చేయాలని, వీలైనంత తొందరలో అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఆయన గురువారం వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ కమిషనర్లు కేఎస్ విశ్వనాథన్, కేతన్ గార్గ్, ఇతర అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో చేపట్టాల్సిన 25 మాస్టర్‌ప్లాన్ రోడ్లకు అవసరమైన భూమి, స్థానిక సమస్యలు, ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్‌ల జారీ ప్రక్రియలను నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసి వచ్చే నెల రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని నిర్దేశించారు. వచ్చే ఏడాది జూన్, జూలై నెలాఖరుకల్లా రోడ్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీ, వీఎంఆర్‌డీ అధికారులు సమన్వయంతో పనిచేసి ... మిగతా 6వ పేజీలో

ఉలిక్కిపడ్డ వన్‌టౌన్

హార్బర్ సమీపంలోని వెల్డింగ్ దుకాణంలో పేలుడు

రెండు కిలోమీటర్లు పరిధి వరకూ వినిపించిన శబ్దం

- ఏం జరిగిందో తెలియక ఆందోళనకు గురైన జనం
- ముగ్గురి మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు



పేలుడు సంభవించిన ప్రదేశం

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): **ఫిషింగ్ హార్బర్ సమీపంలోని బుక్కా వీధి వద్ద ఉన్న వెల్డింగ్ దుకాణంలో గురువారం సాయంత్రం పేలుడు సంభవించడంతో వన్‌టౌన్ ప్రాంతం ఉలిక్కిపడింది. ఈ ప్రమాదంలో దుకాణంలో పనిచేస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందారు. దుకాణంలో పనిచేస్తున్న మరో ఇద్దరితోపాటు పక్కనే ఉన్న స్ర్కాప్ దుకాణం యజమాని తీవ్రంగా గాయపడ్డారు.**

నగరంలో ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఎక్కువమంది ఇళ్లలోనే ఉండిపోయారు. సాయంత్రం వాతావరణం కాస్త చల్లబడడంతో కొందరు శ్రావణ శుక్రవారం షాపింగ్ కోసం మార్కెట్‌కు వెళ్లేందుకు, మరికొందరు కుటుంబాలతో బీచ్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇంతలో హార్బర్ వైపు నుంచి ఒక్కసారిగా భారీ పేలుడు ... మిగతా 6వ పేజీలో



పేలుడు ప్రదేశంలో ఉన్న సిలిండర్



కేజీహెచ్ వద్ద రోదిస్తున్న క్షతగాత్రుడు ఎల్లాజీ కుటుంబ సభ్యులు

ప్రమాదానికి కారణాలపై విచారణ: కలెక్టర్

హార్బర్ సమీపంలోని వెల్డింగ్ దుకాణంలో పేలుడుకు కారణం ఏమిటనేదానిపై సమగ్ర విచారణ జరుపుతామని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేలుడుకు గ్యాస్ సిలిండర్ కారణం కారణమని ప్రాథమిక విచారణలో కొందరు చెబుతున్నారన్నారు. అసలు సిలిండర్‌ను దేనికి ఉపయోగిస్తున్నారు, ఎందుకు పేలిందనేది తెలియాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందినవారితోపాటు గాయపడిన వారిలో ఇద్దరు అదే దుకాణంలో నిత్యం పనిచేస్తున్నవారేనన్నారు. మరొకరు మాత్రం పక్కనే ఉన్న స్ర్కాప్ దుకాణం యజమాని అని తెలిసిందన్నారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ పేలుడులో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించామన్నారు. అవసరమైతే వారిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.



సంఘటన స్థలంలో బాధితుడు



ఆస్పత్రిలో క్షతగాత్రుడు

▶ చాలా బాధాకరం

- వాసుపల్లి రాజ్‌కుమార్, బుక్కావారి వీధి



సుమారు ఎనిమిది నెలల క్రితం గణేష్‌కుమార్ వెల్డింగ్ షాపులో పనికి చేరాను. గురువారం ఉదయం వచ్చాను. మధ్యాహ్నం నుంచి జ్వరం వచ్చినట్టు నలతగా ఉండడంతో రెండు గంటల సమయంలో పర్మిషన్ అడిగి ఇంటికి వెళ్లిపోయాను. ప్రమాదంలో యజమాని, నాతోటి ఉద్యోగులు మరణించడం చాలా బాధాకరం. గణేష్ చాలా బాగా చూసుకొనేవారు.

▶ ఏం జరిగిందో కాసేపు అర్థం కాలేదు

-నిజాముద్దీన్, స్థానికుడు గణేష మిత్రుడు



నేను నా వాహనం మీద వస్తూ షాపునకు సమీపంలో ఉండగానే భారీపేలుడు సంభవించింది. ఏం జరిగిందని చూసేలోపు బాధితులు బయటకు వచ్చి హాహాకారాలు చేసున్నారు. శరీర విడిభాగాలు కనిపించడంతో ఎంత మంది చనిపోయారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. సమీపంలోని ఒక షాపులో నిత్యం పది మందికి పైగా మద్యం సేవిస్తూ ఉంటారు. ఆ సమయంలో అది మూసి ఉండడంతో ప్రాణ నష్టం తగ్గింది.

అవినీతి అనకొండ

విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం విశాఖపట్నం ఎస్ఈ శ్రీనివాస్

- ఈఎన్‌సీ కూడా ఆయనే...
- ఏ ప్రభుత్వం ఉన్నా ఆయనదే హవా
- బిల్లు మంజూరు చేయాలంటే కాంట్రాక్టర్లు ఒక శాతం ముందే ముట్టజెప్పాలి
- నెలాఖరుకు పదవీ విరమణ
- ఈలోగా రూ.ఐదు కోట్ల వసూళ్ల లక్ష్యం... సిబ్బందిపై ఒత్తిడి
- ఆ నేపథ్యంలోనే ఏసీబీకి దొరికిన వైనం



లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఈ శ్రీనివాస్



నగరంలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): **విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చీఫ్ ఎ.శ్రీనివాస్ విశాఖపట్నం సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన అక్రమాల గురించి సిబ్బంది, కాంట్రాక్టర్లు ఇప్పుడు పెదవి విప్పుతున్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ నుంచి ఈఈ వరకూ ప్రతి ఒక్కరూ ఆయన వేధింపులకు గురైనవారేనని అంటున్నారు.**

నగరంలోని ఉషోదయ జంక్షన్ సమీపాన గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఉంది. అక్కడ ఎస్ఈగా ఉన్న శ్రీనివాస్ ఏ ప్రభుత్వం వచ్చినా ఉన్నతాధికారుల నుంచి ప్రజా ప్రతినిధుల వరకూ ప్రతి ఒక్కరినీ మచ్చిక చేసుకుని చక్రం తిప్పారు. గత ప్రభుత్వంలో తన సామాజిక వర్గానికి చెందిన మంత్రి అండదండలతో హవా నడిపిన ఆయన...కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకే సామాజిక వర్గమంటూ ఒక మంత్రికి దగ్గరయ్యారు. విశాఖలో ఎస్ఈగా, విజయవాడలో ఈఎన్‌సీగా...రెండు పోస్టుల్లో తానే కొనసాగేలా చక్రం తిప్పారు. విభాగంలో తనకు ... మిగతా 6వ పేజీలో

మార్కెట్లు కిటకిట

వరలక్ష్మీ వ్రతం సామగ్రి కొనుగోలుదారులతో కిక్కిరిసిన రహదారులు

- ధరలన్నీ భారీగా పెంపు
- చిన్న అరటి పండ్లు డజన్ రూ.80 నుంచి రూ.100
- బంతిపూల దండ రూ.50
- కాసు బంగారం రూ.10,500 పైనే



పూజాసామగ్రి కొనుగోలుదారులతో పూర్ణామార్కెట్ వద్ద రద్దీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) నగరంలో మార్కెట్లన్నీ గురువారం కిక్కిరిసిపోయాయి. రైతుబజార్లు, పూర్ణామార్కెట్, జగదాంబ సెంటర్, ఆశీల్‌మెట్ట, కంచరపాలెం, అక్కయ్యపాలెం, గోపాలపట్నం, గాజువాక తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. శ్రావణమాసంలో మూడో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేయడం ఆనవాయితీ. ఈ పూజలో భాగంగా అమ్మవారిని పూలతో అందంగా అలంకరిస్తారు. అన్ని రకాల పండ్లను నైవేద్యంగా సమర్పిస్తారు. ముత్తయిదువులను ఇంటికి పిలిచి వాయినాలు ఇస్తారు. బంగారం కాసు కొని దాంతో పూజ చేస్తారు. ఇంకా డబ్బులు ఉంటే కొత్త ఆభరణాలు కొని లక్ష్మీదేవికి పెడతారు. ప్రతి హిందువు ఇంట్లో ఈ పూజ తప్పనిసరి. దీనికి ఈసారి ప్రతి గృహిణి భారీగానే ఖర్చు చేయాల్సి వచ్చింది. అన్నిరకాల వస్తువుల ధరలు పెంచేశారు. మామిడి కొమ్మలు ఇరవై రూపాయలు. కొబ్బరికాయ చిన్నదైతే రైతుబజారులో రూ.35, బయట అయితే రూ.40. కొంచెం పెద్దగా ఉంటే రూ.50 చొప్పున తీసుకున్నారు. అరటి పండ్లు దేశీ రకం చిన్నవే రైతుబజార్లలో డజను రూ.80 చొప్పున విక్రయించారు. బయట పెద్ద అరటిపండ్లు డజను రూ.100 నుంచి రూ.120కి అమ్మారు. ఇక యాపిల్, దానిమ్మ, బత్తాయి వంటివి సైజును బట్టి వంద రూపాయలకు రెండు నుంచి మూడు చొప్పున ఇచ్చారు. పూల ధరలు బాగా పెరిగిపోయాయి. సాధారణ ... మిగతా 6వ పేజీలో

దసరా నాటికి రైల్వే జోన్ ఆపరేషన్

- రైల్వే మంత్రిని కోరిన ఎంపీ శ్రీభరత్
- విశాఖకు మూడు రైళ్లు కేటాయించాలని వినతి



రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ ఇస్తున్న ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఈ ఏడాది విజయదశమి (అక్టోబరు 2) నుంచి ఆపరేషన్‌లోకి తీసుకు రావాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎంపీ శ్రీభరత్ కోరారు. ఢిల్లీలో గురువారం మంత్రిని కలిసి త్వరగా గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించాలన్నారు. విశాఖ నుంచి మూడు కీలక రైళ్లు అవసరమని ... మిగతా 6వ పేజీలో

యాత్రి నివాస్ సిద్ధం

రెండేళ్ల తరువాత అందుబాటులోకి హరిత హోటల్

- రూ.12.5 కోట్లతో ఆధునికీకరణ
- 42 ఏసీ రూమ్‌లు, బార్, రెస్టారెంట్, మీటింగ్ హాల్
- బుకింగ్స్ ప్రారంభం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) దాదాపుగా రెండేళ్ల తరువాత విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) పర్యాటకులకు వసతి సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు ఎటువంటి వసతి కల్పించలేని దుస్థితి ఏర్పడింది. రుషికొండలో సముద్రతీరాన అందమైన హరిత రిసార్ట్స్ ఉండేవి. నాటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పర్యాటకులకు స్టార్ హోటల్ నిర్మిస్తామంటూ మాయమాటలు చెప్పి దానిని కూలగొట్టారు. అక్కడ సొంత కుటుంబం నివాసం కోసం రూ.450 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నారు. అది ఎందుకూ కొరగాకుండా పోయింది. ఎంవీపీ కాలనీలో అప్పుఘర్ వద్ద హరిత హోటల్ (యాత్రీ నివాస్) ఉండేది. దానిని మరమ్మతుల పేరుతో 2023 ఆగస్టులో మూసేశారు. అప్పటి నుంచి విశాఖపట్నం వచ్చే పర్యాటకులు ప్రైవేటు హోటళ్లలోనే దిగాల్సి వచ్చింది. ఇలా రెండేళ్ల ... మిగతా 6వ పేజీలో

ప్రారంభానికి సిద్ధమైన యాత్రి నివాస్



18న హెలికాప్టర్ మ్యూజియం ప్రారంభం

- అదేరోజు కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆర్కే బీచ్‌రోడ్డులో ఏయూ కన్వెన్షన్ సెంటర్ సమీపాన వీఎంఆర్‌డీఏ ఏర్పాటు చేసిన యుహెచ్-3హెచ్ హెలికాప్టర్ మ్యూజియాన్ని ఈ నెల 18వ తేదీన ప్రారంభించనున్నట్టు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చేతులు మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కైలాసగిరిపై రూ.1.5 కోట్లతో చేపట్టనున్న త్రిశూల్ ప్రాజెక్టుకు కూడా అదేరోజు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామన్నారు. దీనిని ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇది రాత్రి పూట వెలుగుతుందని, నగరంలో ఎక్కడి నుంచైనా కనిపిస్తుందన్నారు.

మజ్జివలస రేషన్ డీలర్ సస్పెన్షన్



రేషన్ డిపోను తనిఖీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

భీమునిపట్నం (రూరల్) ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : భీమిలి రూరల్ మండలం మజ్జివలస రేషన్‌షాపు డీలర్ బోని జ్యోతిని భీమిలి రెవెన్యూ అధికారులు సస్పెండ్ చేశారు. రేషన్ దుకాణాన్ని సక్రమంగా తెరవడం లేదంటూ ఆరోపణలు రావడంతో ఈ విషయమై గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ పైల రామారావు స్పందించి, పౌర సరఫరాల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాసరావును పరిశీలక అధికారిగా నియమించారు. ఆయన గురువారం ఈ రేషన్ డిపోను తనిఖీ చేసి స్టాక్‌లో తేడా ఉన్నట్టు గుర్తించారు. అక్కడ ఏర్పాటు చేసిన బోర్డులో స్టాక్ వివరాలను నమోదు చేయలేదని శ్రీనివాసరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు డిపో తెరవాల్సి ఉండగా, డీలర్ జ్యోతి సమయపాలన పాటించడం లేదని పలువురు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ వివరాలన్నింటిపైనా డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసి సస్పెండ్ చేసినట్టు వెల్లడించారు. తాత్కాలికంగా పక్క డీలర్‌కు డిపో నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్టు తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన



నిరసన తెలుపుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

భీమునిపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కళాశాల ముందు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ కళాశాలలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో వారు మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బందికి సాధారణ బదిలీలు చేపట్టాలని, ఎయిడెడ్ కళాశాలల సిబ్బందిని వారి వారి మాతృ సంస్థలకు పంపించాలని, డీఏ బకాయిలు విడుదల చేయాలని, ఐఆర్ ప్రకటించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా జీసీజీటీఏ అధ్యక్షుడు విష్ణుమూర్తి, అధ్యాపకులు సహదేవుడు, ప్రసాదరావు, వెంకటరావు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో నాటకోత్సవాలు

భీమునిపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 9, 10 తేదీల్లో నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు కళాసాహితి సంస్థ అధ్యక్షుడు పి. రాజేంద్రప్రసాద్ వర్మ తెలిపారు. శనివారం ఈ కార్యక్రమాలు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి సమావేశంతో ప్రారంభమవుతాయని, అనంతరం పది గంటల నుంచి నాటకోత్సవాలు జరుగుతాయన్నారు. ఆదివారం ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

అలంకారప్రాయంగా సుజల స్రవంతి

- నిర్వహణ లోపంతో పేదలకు అందని శుద్ధి చేసిన తాగునీరు
- పట్టించుకోని గ్రేటర్ అధికారులు
- ప్రైవేటు ఆర్వో ప్లాంట్లలో ప్రమాణాలు పాటించకున్నా చర్యలు శూన్యం



సుజల పథకం భవనం



నీటికోసం ఏర్పాటు చేసిన బోరు

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని తక్కువ ధరకే అందజేయాలనే లక్ష్యంతో ఏరాటు చేసిన 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' అమలు నీరు గారిపోయింది. 2015లో అప్పటి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. మహా విశాఖ 98వ వార్డు పరిధిలోని రాజవీధిలో ఉన్న మహిళా ప్రాంగణంలో 2015, మార్చి 13న అందుబాటులోకి తీసుకువచ్చారు. దాని నిర్వాహణను అప్పటి వార్డు తెలుగు మహిళాధ్యక్షురాలు లొగడల వరలక్ష్మికి అప్పగించారు. దాంతో సుజల స్రవంతి ద్వారా రూ.2 లకే 20 లీటర్ల స్వచ్ఛమైన ఫిల్టర్ వాటర్ అందించారు. ఈ పథకం కింద ప్రతిరోజూ వార్డులోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు రూ.పదివేల లీటర్ల తాగునీటిని తీసుకువెళ్లేవారు. పథకం కోసం ఆ భవనంలో వినియోగించిన విద్యుత్ చార్జీలను జీవీఎంసీ చెల్లించేది. ఆర్వో ప్లాంట్ కనీస మరమ్మత్తులను నీటి విక్రయాలుతో వచ్చిన సొమ్ముతో చెల్లించేవారు. ఆ విధంగా ఎందరో సాధారణ ప్రజలకు ఆరోగ్యానికి రక్షణగా నిలిచిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం నిర్వహణ లోపంకారణంగా తొందర్లోనే మూతపడింది. దాంతో చాలా మందికి పరిశుభ్రమైన తాగునీరు అందని పరిస్థితి నెలకొంది.

జీవీఎంసీ విద్యుత్ చార్జీలను చెల్లించకపోవడం వల్ల ప్లాంటు నడవక మూతపడినట్టు సమాచారం. ఈ ప్లాంటు మూతపడటంతో వార్డులో సుమారు పది వరకు ప్రైవేటు ఆర్వో ప్లాంట్లు తమ వ్యాపారాన్ని విస్తరించాయి. అయితే ఆ ప్లాంటులో విక్రయాలు చేస్తున్న సుజలంలో టీడీఎస్ నిర్ణీత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అటువంటి ఆర్వో ప్లాంట్లపై జీవీఎంసీ క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు మామూళ్ల మత్తులో కనీసం కన్నెత్తి చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణం జీవీఎంసీ అధికారులు స్పందించి ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

ఆటో కార్మికుల ఆందోళన

తగరపువలస, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం తగరపువలసలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సంతపేట నుంచి తాతా థియేటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి ఇబ్బందికరంగా ఉన్న 20వ నంబరు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ జిల్లా ఆటో కార్మికులు సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకంలో రూ15 వేలు చెల్లించాలని పెట్రోల్, డీజిల్‌పై రాయితీలను కల్పించాలని కోరారు. ఆటో కార్మికులపై పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు,మండల శాఖ అధ్యక్షుడు నీలాతి రాము, ఆటోస్టాండ్ అధ్యక్షుడు శివారెడ్డి, పెంటరాజు తదితరులు పాల్గొన్నారు.



తగరపువలసలో మానవహారం నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలి

- భీమిలి క్రైమ్ ఎస్ఐ సూర్యప్రకాష్



మాట్లాడుతున్న ఎస్ఐ సూర్యప్రకాశ్, వేదికపై కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు

భీమునిపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కళాశాలల్లో ర్యాగింగ్ అనే భూతాన్ని తరిమికొట్టాలని విద్యార్థులను భీమిలి పోలీసుస్టేషన్ క్రైమ్ బ్రాంచ్ ఎస్ఐ ఎస్.సూర్య ప్రకాశ్ పిలుపునిచ్చారు. గురువారం భీమిలి ప్రభుత్వ ఎస్వీఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నతంగా జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. అనవసరమైన విషయాలు, క్షణికావేశాలతో ప్రతికూల నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. తల్లిదండ్రులు, పాఠశాలు, మీ గ్రామాలకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ పి. సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతమైన ఆలోచనలతో భవిష్యత్‌కు బంగారు బాట నిర్మించుకోవాలని కోరారు. కళాశాలలో ఉన్న సదుపాయాలను సద్వినియోగపర్చుకుని ఉన్నతంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి, అధ్యాపకులుబి.ప్రసాదరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

యాత్రి నివాస్ సిద్ధం

... 5వ పేజీ తరువాయి

నడిచింది. యాత్రీ నివాస్ ఆధునీకీకరణ పనులను ఆరు కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించి రూ.12.5 కోట్లకు తీసుకువెళ్లారు. అప్పటి ఏపీటీడీసీ ఇంజనీరింగ్ అధికారులు అనూహ్యంగా ఖర్చు పెంచేశారు. దానిపై అనేక విచారణలు చేపట్టారు. ఎట్టకేలకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో మిగిలిన పనులు పూర్తిచేసి అప్పగించారు.

ఆధునిక వసతులతో

ఆధునికీకరించిన యాత్రీ నివాస్‌లో 42 ఏసీ రూమ్‌లు ఉన్నాయి. ఏసీ సూట్, ఏసీ డీలక్స్ ఏసీ ఎగ్జిక్యూటివ్ రూమ్‌లుగా విభజించారు. ఎగ్జిక్యూటివ్ రూమ్ రూ.3920కే ఇస్తున్నారు. ఏసీ డీలక్స్‌లో నలుగురు ఉంటే రూ.5,600 తీసుకుంటున్నారు. ఉండే మనుషులను బట్టి టారిఫ్ నిర్ణయిస్తున్నారు. రెస్టారెంట్, బార్, సమావేశ మందిరం వంటి వసతులు సమకూర్చారు. దీనిని పర్యాటక శాఖ మంత్రితో ప్రారంభింపజేయాలని యోచిస్తున్నారు. ఈలోగా పర్యాటకులు ఎవరైనా వచ్చి ఉంటామంటే...తాత్కాలికంగా రూమ్‌లు అద్దెకుఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఏపీటీడీసీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బుక్‌చేసుకోవచ్చు. వారం, పది రోజుల్లో దీనిని అధికారికంగాప్రారంభించే అవకాశముందని పర్యాటకశాఖ వర్గాలుచెబుతున్నాయి.

మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి వేగవంతం

... 5వ పేజీ తరువాయి

ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయాలన్నారు.

కన్వేయన్స్ డీడ్‌లకు త్వరితగతిన రిజిస్ట్రేషన్

వివిధ మార్గాల్లో కన్వేయన్స్ డీడ్ (ఆస్తి బదిలీ పత్రం) పొందిన లబ్ధిదారులకు త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయాలని జోనల్ కమిషనర్లు, మండల స్థాయి రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు 30, 45 ద్వారా చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణతోపాటు కన్వేయన్స్ డీడల రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించి మార్గదర్శకాలు జారీచేశారు. జీవో 27 మేరకు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, జీవో 30 ప్రకారం ఆక్రమణల క్రమబద్ధీకరణపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కన్వేయన్స్ డీడ్‌లకు సంబంధించి రోజుకు 30 రిజిస్ట్రేషన్లు లక్ష్యంతో ప్రతి తహశీల్దారు పనిచేయాలని ఆదేశించారు. మొత్తం ప్రక్రియ రెండు నెలల్లో పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

ఉలిక్కిపడ్డ వన్‌టౌన్

... 5వ పేజీ తరువాయి

శబ్దం వినిపించడంతో ఆ పరిసర ప్రాంతాలవాసులు కంగారుపడ్డారు. ఏం జరిగిందో కొంతసేపు ఎవరికీ అర్థం కాలేదు. పరిసర ప్రాంతాల్లో ఉన్నవారంతా ఆందోళనతో అక్కడకు చేరుకునేసరికి రెండు మృతదేహాలు కనిపించాయి. మరో నలుగురు శరీరాలు పూర్తిగా కాలిపోయి, సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. కొంతసేపు ఎవరూ వారి సమీపంలోకి వెళ్లడానికి సాహసించలేకపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి గాయాలతో రక్తమోడుతున్న వారిని ఆటోలో కేజీహెచ్‌కు తరలించారు. పేలుడు ధాటికి వెల్డింగ్ దుకాణంతో పాటు పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణం, మరో బడ్డీ నామరూపాల్లేకుండా పోయాయి. రోడ్డుపై ఎక్కడచూసినా దుకాణాల్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయి. పేలుడు శబ్దం వన్‌టౌన్ హార్బర్ నుంచి కేజీహెచ్ వరకు, బుక్కావీధి నుంచి చెంగలరావుపేట, పూర్ణామార్కెట్ వరకూ వినిపించింది.

కాగా, పేలుడు జరిగిన ప్రాంతంలోకి వెళ్లేందుకు కొందరు ప్రయత్నించడంతో వన్‌టౌన్ సీఐ జీడీబాబు ప్రత్యేక సిబ్బందిని నియమించి నియంత్రించారు. అగ్నిమాపక సిబ్బంది పేలుడు జరిగిన ప్రాంతంలో ఇంకా ఏమైనా సిలిండర్లు పేలే అవకాశం ఉందేమోనని పరిశీలించారు. వెల్డింగ్ దుకాణంలో మూడు ఎల్‌పీజీ సిలిండర్లతోపాటు రెండు ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయి. ఇంకేమైనా పేలుడుకు కారణమైందా? అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తుచేస్తున్నారు.

సింహాచలేశునికి వైభవంగా సిరి సంపెంగల పూజ



సింహాద్రినాథునికి పూజలు చేస్తున్న అర్చకుడు



భక్తుల కాళ్లు కాలకుండా కార్పెట్ తడుపుతున్న దృశ్యం

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సింహాద్రినాథునికి గురువారం సిరి సంపెంగలతో వైభవంగా పూజలు చేశారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను యథావిధిగా నిర్వహించాక ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని, ఉభయ దేవేరులను బంగారు ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ సిరి సంపెంగలతో స్వామివారికి పూజలు చేశారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఇదే వేదికపై అప్పన్న స్వామి నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి పెదగంట్యాడ గ్రామానికి చెందిన సంపెంగ ఈశ్వరరావు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో గురువారం ఆలయ ప్రజా సంబంధాల అధికారి వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఆలయ ఆచారం ప్రకారం దాతకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

ఎండ వేడిమి నుంచి ఉపశమనానికి..

వారం రోజులుగా భానుడు భగభగల కారణంగా అప్పన్న భక్తులు మాడవీధుల్లో కాళ్లు కాలుతూ ఇబ్బంది పడుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి దేవస్థానం ఈవో వి.త్రినాథరావుకు జారీ చేసిన ఆదేశాల మేరకు గురువారం పీఆర్వో కార్యాలయానికి చేరువలో ఉన్న కార్పెట్‌ను నీటితో తడిపి చల్లదనాన్ని చేకూర్చారు. అలాగే పీఆర్వో కార్యాలయం నుంచి సింహగిరి బస్టాండ్ వరకు కూడా కార్పెట్‌ను చల్లని వాతావరణ కల్పించాలని ఓ భక్తుడు పీఆర్వో కార్యాలయ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కూలిన రక్షణ గోడ



సాగర్‌నగర్ బీచ్ రోడ్డులో కూలిన రక్షణ గోడ

సాగర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సాగర్‌నగర్ బీచ్ రోడ్డులో కల్వర్టుకు ఉన్న రక్షణ గోడను బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కొంత భాగం కూలిపోయింది. బీచ్ రోడ్డులో కొందరు భారీ వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ క్రమంలో డివైడర్ల మధ్యనున్న విద్యుత్ స్తంభాలను ఢీకొనడం, కల్వర్టుల రక్షణ గోడలను ఢీకొట్టడంతో అవి ధ్వంసమవుతున్నాయి. కాగా బుధవారం అర్ధరాత్రి రక్షణ గోడను ఏ వాహనం ఢీకొన్నాదో తెలియరాలేదు. ఆరిలోవ పోలీసులు సమీపంలో గల సీసీ కెమెరాలను పరిశీలించి ప్రమాదానికి గురైన వాహనాన్ని గుర్తించి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వారి వద్ద నుంచి రికవరీ జరిగేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పేదలకు ఉచితంగా మండపాలను కేటాయించాలి

- సింహాచలం దేవస్థానం ఈవోకు వీహెచ్‌పీ ప్రతినిధుల విజ్ఞప్తి



ఈవోను సత్కరించిన వీహెచ్‌పీ ప్రతినిధులు

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామి సన్నిధిలో వివాహాలు చేసుకోదలచిన పేదలకు ఉచితంగా మండపాలను కేటాయించాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావును కోరారు. ఈ మేరకు గురువారం ఈవోను ఆయన కార్యాలయంలో కలిసి గతంలో సింహగిరిపై పెళ్లిళ్ల నిర్వాహకులను సదరు కాంట్రాక్టర్ దోచుకున్నాడని, ఆ కాంట్రాక్టును రద్దు చేయాలని కోరుతూ తాము నిరాహార దీక్ష చేపట్టగా అందుకు దేవస్థానం అంగీకరించిందని వివరించారు. అందుకు అనుగుణంగా కాంట్రాక్టును రద్దు చేయటం పట్ల హర్షం ప్రకటిస్తూనే... అప్పటి హామీ ప్రకారం పేదలకు కనీసం ఐదు కల్యాణ మండపాలను ఉచితంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా త్రినాథరావును దుశ్శాలువాతో సత్కరించారు. ఈవోను కలిసిన వారిలో వీహెచ్‌పీ ప్రతినిధులు పూడిపెద్ది శర్మ, మీసాల రవీంద్ర, కాళ్ల జగన్ ఉన్నారు.

నేడు శ్రీవారి ఆలయంలో 'సౌభాగ్యం' నిర్వహణ

సాగర్‌నగర్, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): రుషికొండ శ్రీమహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి రుషికొండ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని పురష్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం ,హిందూధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సౌభాగ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు.సాయంత్రం 4గంటల నుండి ముత్తైదువులకు పసుపు, కుంకుమ, గాజులు, కంకణాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పు

పద్మనాభం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పద్మనాభం సబ్ స్టేషన్ పరిధి గంధవరం ఫీడర్‌లో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా చేస్తున్న సమయాన్ని మార్పు చేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ జగన్మోహనరావు తెలిపారు. ప్రస్తుతం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. అయితే ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఓవర్ లోడ్ సమస్య తలెత్తి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అందువల్ల ఈపీడీసీఎల్ విశాఖ జోన్-3 ఈఈ ఆదేశాల మేరకు వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలను గంధవరం ఫీడర్‌లో మార్పు చేశామన్నారు. ఇకపై ఉదయం 6 నుంచి 10 గంటల వరకు (నాలుగు గంటలు), మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు (5 గంటలు) సమయాల్లో గంధవరం ఫీడర్ పరిధిలోని వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ మార్పుల మేరకు వ్యవసాయానికి నీరు పెట్టుకోవాలని ఏఈ సూచించారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు భాను, విద్యార్థులు, ఉపాధ్యాయులు

సింహాచలం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన హైస్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో 1983లో పదో తరగతి చదివిన ప్రస్తుత కొటక్ మహేంద్రా బ్యాంక్ సీనియర్ వైస్ చైర్మన్ ఎం.సత్యసాయి మోహన్ ఆర్థికసాయంతో 50 మంది విద్యార్థులకు వైట్ కలర్ దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విత్తన బంతులతో విద్యార్థులు

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సింహాచలం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వాతావరణం కలుషితంగా మారుతున్నందున పర్యావరణ పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సింహాచల దేవస్థానం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భాను అన్నారు. జేడీ ఫౌండేషన్ సౌజన్యంతో గురువారం విత్తన బంతులు చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా సింహగిరి మెట్ల మార్గం తొలిపావంచా వెనుక ఉన్న కొండవాలు ప్రాంతంలో విద్యార్థులతో రావి, మర్రి, సీతాఫలం, సపోటా, కుంకుడు, గంగరావి, చింత, తదితర చెట్ల విత్తనాల బంతులను చల్లించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణకాంతి, కృష్ణజ్యోతి, జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్డులో అధికారుల పర్యటన

మధురవాడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 7వ వార్డు పరిధిలో ప్రజలు పలు సమస్యలుతో ఇబ్బందులు పడుతున్నారని, వాటిని పరిష్కరించాలని కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ విజ్ఞప్తి మేరకు గురువారం వార్డు పరిధిలోని పల ప్రాంతాల్లో పర్యటించారు. స్వతంత్ర నగర్‌లో తాగునీరు, పారిశుధ్యం, వీధి లైట్లు, కాలువల్లో పూడికలు పేరుకుపోవడం, తదితర సమస్యలపై సంబంధిత అధికారులతో కలిసి టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, పలువురు కూటమి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

దసరా నాటికి రైల్వే జోన్ ఆపరేషన్

... 5వ పేజీ తరువాయి

వివరించారు. తిరుపతికి రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైలు, బెంగళూరుకు సాయంత్రం బయలుదేరేలా వందేభారత్ స్లీపర్ రైలు, విజయవాడ, గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ రైలు వేయాలని కోరారు. వీటి వల్ల అనేక జిల్లాలకు కనెక్టివిటీ లభిస్తుందన్నారు.

అవినీతి అనకొండ

... 5వ పేజీ తరువాయి

ఎవరు పోటీ ఉండకూడదని కుట్రతో తనతోపాటు డీఈగా పదోన్నతి పొందిన అధికారిపై లేనిపోని ఫిర్యాదులు చేశారు. ఆ అధికారి ఇప్పటికీ డీఈగానే ఉండగా, శ్రీనివాస్ మాత్రం ఈఈ, ఎస్ఈ, సీఈ, చివరకు ఈఎన్‌సీ వరకూ పదోన్నతులు పొందారు. గత ప్రభుత్వంలో తనకున్న పలుకుబడి ఉపయోగించి పార్వతీపురంలో ఎస్ఈగా పనిచేసిన వ్యక్తిని సస్పెండ్ చేయించడంతోపాటు అక్కడ కార్యాలయాన్ని ఎత్తివేయించారు. ప్రస్తుతం విశాఖలోని ఎస్ఈ కార్యాలయం పరిధిలోకి ఉత్తరాంధ్రలో ఆరు జిల్లాలు ఉండేలా మేనేజ్ చేసుకున్నారు. తనను ఎదిరించి గట్టిగా ప్రశ్నించిన ఒక ఈఈని ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమకు బదిలీ చేశారు. ఇటీవల ఒక ఏఈని సస్పెండ్ చేశారు.

ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న శ్రీనివాస్ అధికారంలో ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడి ఏసీబీకి చిక్కారు. ఈ నెలలో పదవీ విరమణ చేసేలోగా ఐదు కోట్ల రూపాయలు వసూలు చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఏఈ నుంచి ఈఈ వరకు ప్రతి ఒక్కరికీ లక్ష్యాలు విధించారంటున్నారు. సొమ్ములివ్వని అధికారులపై చర్యలకు ఉపక్రమించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్లను పీడించి లంచాలు వసూలు చేసేవారని ఒకరు ఆరోపించారు. బిల్లు ఆమోదించాలంటే ఒక శాతం ముందుగానే ముట్టజెప్పాలి. విశాఖ ఎస్ఈ కార్యాలయం పరిధిలో ఇటీవల కోట్ల రూపాయిల బిల్లులు మంజూరుచేశారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఈ ఏడాది మార్చిలోగా మంజూరుకాకపోతే తిరిగి సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాలి. కానీ ఆ విషయాన్ని కాంట్రాక్టర్లకు చెప్పలేదు. దీనిపై కొందరు కాంట్రాక్టర్లు ఇటీవల విశాఖ వచ్చిన మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదుచేశారు. కొసమెరుపు ఏమిటంటే...ఏసీబీకి పట్టించిన కాంట్రాక్టర్లు, ఈఎన్‌సీ శ్రీనివాస్ ఒకప్పుడు మంచి మిత్రులు. మిత్రులైనా పైసలు ఇవ్వకపోతే బిల్లు మంజూరుచేసేది లేదని తెగేసి చెప్పడంతో ఏసీబీకి పట్టించేంత వరకూ వెళ్లినట్టు తెలిసింది. కాగా ఏసీబీకి దొరికిన శ్రీనివాస్ వేధింపులు, అక్రమాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని కూటమి పార్టీ సానుభూతిపరుడైన కాంట్రాక్టర్ ఒకరు వెల్లడించారు.

మార్కెట్లు కిటకిట

... 5వ పేజీ తరువాయి



బంగారం దుకాణంలో రద్దీ

రోజుల్లో బంతి పూల దండ ఒక్కొక్కటి రూ.30 చొప్పున అమ్ముతారు. శ్రావణ శుక్రవారం కావడంతో రూ.50 చేసేశారు. సంపెంగ పూలు డజను వంద రూపాయలకు అమ్మారు. అలంకరణకు ఉపయోగించే అరటి మొక్కలు చిన్నవి ఒక్కొక్కటి రూ.50కి విక్రయించారు. కలువ, తామర పూలు ఒక్కొక్కటి రూ.20కి ఇచ్చారు. పూర్ణామార్కెట్‌లో ముత్తయిదవులకు పెట్టే గాజులు, జాకెట్ ముక్కల విక్రయాల వ్యాపారం భారీ ఎత్తున సాగింది.

బంగారు దుకాణాలు కిటకిట

వరలక్ష్మి వ్రతానికి తప్పనిసరిగా కాసు బంగారం పెట్టాలనే ఆనవాయితీని చాలామంది పాటిస్తారు. బంగారం 22 క్యారెట్లు గ్రాము ధర రూ.9,400 కాగా అదే క్యారెట్‌తో చేసిన కాసును షాపుల్లో రూ.10,500 నుంచి రూ.12 వేల వరకు విక్రయించారు. కాసు తయారీకి కూడా 'వాల్యూ ఎడిషన్' పేరుతో అదనపు మొత్తాలు గుంజారు. కొన్ని షాపులు కేడీఎం అంటూ 24 క్యారెట్ల ధరను వసూలు చేశాయి. ప్రధాన షాపుల్లో గురువారం మధ్యాహ్నానికే గ్రాము బరువు ఉండే కాసులు అయిపోయాయి. మూడు, ఐదు గ్రాముల కాసులు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో చాలా మంది నిరుత్సాహంగా వన్‌టౌన్ మార్కెట్‌కు వెళ్లిపోయారు. కాసు బంగారంతో కలుపుకొంటే సగటున ఒక్కో కుటుంబం ఈ వ్రతానికే రూ.15వేల వరకు వెచ్చించింది. నగరంలో బుధ, గురువారాల్లో ఈ పూజ పేరుతో వంద కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని అంచనా.

రైతుబజార్‌లో మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాస్‌కిరణ్ తనిఖీలు

పెదవాల్తేరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానికరైతుబజార్‌లో మార్కెటింగ్‌శాఖ డి.డి. శ్రీనివాస్‌కిరణ్ గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. బజార్‌లో ఉన్న ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి రైతుల గుర్తింపు కార్డులు పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. రైతుబజార్‌లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, ఎవరైనా ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతుబజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. వినియోగదారుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్టేట్ ఆధికారి సత్యకళ, లోవరాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 48, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 32, పచ్చిమిర్చి 66, కాకరకాయలు 32, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 16, క్యారెట్ 42,దొండకాయలు 34, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 26, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60,బిద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 78, కీరదోస 30, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 36, చిలగడదుంపలు 44, కంద 42, దేముడు చిక్కుడు 90, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీనా (కట్ట) 5, చుక్క కూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190



ఎంవీపీ కాలనీ : రద్దీగా ఉన్న రైతు బజార్



పువ్వుల స్టాళ్ల వద్ద కొనుగోలుదారులు



ఆరిలోవ : పండ్ల దుకాణం వద్ద సందడి

బజార్లకు శ్రావణ కళ

- వరలక్ష్మీ వ్రత సామగ్రి కోసం భారీగా తరలి వచ్చిన కొనుగోలుదారులు
- అధిక ధరలకు విక్రయాలు

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రి కోసం వినియోగదారులు భారీ సంఖ్యలో తరలి రావడంతో రైతు బజార్‌లో విపరీతమైన రద్దీ నెలకొంది. బజార్‌లో క్రయవిక్రయాల సందడి నెలకొనగా, రైతు బజార్ ఎదురు రోడ్డులో మరింత రద్దీ ఏర్పడి, వాహన రాకపోకలకే కాకుండా పాదచారులకు సైతం ఇబ్బందిగా మారింది. గురువారం ఉదయం నుంచి రద్దీగా ఉన్నా, ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎంవీపీ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి టీటీడీ కూడలి వరకూ రహదారికి ఓ పక్క పండ్ల దుకాణాలు, బడ్డీలతో నిండిపోయింది. ఇక్కడి కొనుగోళ్లతో సహజంగానే రద్దీ ఉంటుంది. మరో పక్క వ్యాపార సముదాయాలకు వచ్చే వాహనాల పార్కింగ్‌తో పాటు అక్కడక్కడా అనధికారి బడ్లు, దుకాణాలు ఏర్పాటు చేయడంతో మరింత రద్దీ ఏర్పడింది. కనీసం అవసరం లేని వారు ఈ దారిలోకి రాకుండా, ఇరువైపులా పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. రైతు బజార్‌లో తెల్లవారు జాము నుంచే విపరీతమైన రద్దీ ఏర్పడింది. రాత్రి వరకూ కొనసాగింది. ముఖ్యంగా అరటిపండ్లు, కొబ్బరి కాయలు, పువ్వులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ రద్దీలో చాలా మంది వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాల తాళాలను పడేసుకోవడంతో, ఈవో కార్యాలయం వద్ద ఫిర్యాదు చేశారు. కొందరి తాళాలు దొరికాయని వినియోగదారులే కార్యాలయంలో అప్పగించారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వరలక్ష్మి వ్రతం నేపథ్యంలో పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన భక్తులతో ఆరిలోవ మార్కెట్ గురువారం కిటకిటలాడింది. పూజకు కావాల్సిన పువ్వులు, పండ్లు, పూజా సామగ్రి వంటివి కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు అధికంగా విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆయా సామగ్రి అమ్మకాలు సాగించిన వ్యాపారులు ధరలకు విపరీతంగా పెంచేశారని కొనుగోలుదారులు వాపోయారు. కేవలం 5 చామంతి పువ్వులు రూ.20, కొబ్బరికాయ రూ40, అరటి పండ్లు డజను రూ.90, చిన్న గరిక పూస కట్ట రూ.10 ధర పలికాయి. ఇలా ధరలు అధికంగా ఉండడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తారు. అయితే తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇలాంటి సమయాల్లో ధరల నియంత్రణకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఎంవీపీ కాలనీ : రైతుబజార్ ఆవరణ నిండిపోయిన వాహనాలు

పెదవాల్తేర్‌లో..

పెదవాల్తేరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం పురష్కరించుకుని పెదవాల్తేర్ రైతుబజార్ గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం సందర్భంగా పూజా సామగ్రి కోనుగోలు నిమిత్తం అధిక సంఖ్యలో కొనుగోలుదారులు వచ్చారు. దీంతో కొబ్బరికాయలు, పండ్లు, పువ్వుల కౌంటర్లు వినియోగదారులతో రద్దీగా కనిపించాయి. మహిళలు చామంతి, గులాబీ, సంపంగి, మల్లిపువ్వులు తదితర పూలను కొనుగోలు చేశారు.పలువురు రైతులు పత్రి, ఇతర పూజా సామగ్రి, కిరాణా కౌంటర్లలో పంప్పులు, నేయి విక్రయించారు.

28న సెయింట్ ఏఐ ల్యాబ్స్ ప్రారంభోత్సవం

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ రాక



గంటా రవితేజకు యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందిస్తున్న మంత్రి నారా లోకేశ్

భీమునిపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్ ఈ నెల 28న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సీఎస్ఆర్ కింద దశలవారీగా రూ.8 కోట్ల నిధులతో సెయింట్ కంపెనీ ఏఐ ల్యాబ్స్ నెలకొల్పనుందని ఆయన తెలిపారు. జిల్లాలో 50 పాఠశాలల్లో 7వ తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐసీటీ టూల్స్, ఎల్‌వోటీ రోబోటిక్స్ కిట్స్ ద్వారా నాణ్యమైన డిజిటల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. వీటిలో 28 పాఠశాలలు భీమిలి నియోజకవర్గంలోనే ఉండడం విశేషమన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 25 వేల మంది విద్యార్థులు, 200 మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా గురువారం అమరావతిలో మంత్రి లోకేశ్‌ను ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర పుస్తకాన్ని గంటా రవితేజకు లోకేశ్ అందజేశారు.

'మహిళలు గైనిక్ పరీక్షలు చేయించుకోవాలి'

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రెగ్యులర్‌గా గైనిక్‌కు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం వల్ల గర్భాశయ క్యాన్సర్ వంటివి ప్రారంభ దశలోనే గుర్తించేఅవకాశం ఉంటుందని డాక్టర్ ఎంవీఆర్ శైలజ అన్నారు. ఎంవీపి కాలనీలోని సమతా కళాశాలలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

15వ వార్డులో రూ.90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, కార్పొరేటర్ శ్రీవిద్య, రవికుమార్ తదితరులు

వెంకోజీపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డులోని సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో రూ.90 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మెట్లు, డ్రైనేజీ ఆధునీకరణ పనులు గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండవాలు ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులను ప్రారంభించామని, ఇప్పడు కొండప్రాంత వాసులకు మెట్లు, డ్రైనేజీలు ఆధునీకరణను చేపట్టనున్నట్టు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, జీవీఎంసీ ఈఈ గంగాధర్, డీఈ విజయ్‌కుమార్, జనసేన వార్డు అధ్యక్షురాలు ఎడ్ల కళావతి, సింహాద్రిపురం గ్రామపెద్దలు, లక్ష్మీనరసింహనగర్ పెద్దలు, టీడీపీ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్గత సామర్థ్యాలు పెంపొందేలా బోధన చేయాలి

- విద్యా శాఖ ఆర్జేడీ విజయ్‌భాస్కర్



సైన్స్ ప్రాజెక్టుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ విజయ్‌కుమార్, డీఈవో ప్రేమ్‌కుమార్ తదితరులు

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లోని అంతర్గత సామర్థ్యాలు పెంపొందించే దిశగా ఉపాధ్యాయులను బోధన చేయాలని జోన్-1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఇన్‌స్పైర్ మనక్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. అప్పుడు వారిలో పరిశోధన, పరిశీలన వంటి అభిరుచులు ఏర్పడతాయన్నారు. ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులకు చక్కని మార్గదర్శకత్వం వహించి, సృజనాత్మకంగా ఆలోచించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ప్రాజెక్టులు నామినేట్ చేయడం విధిగా చేయాలన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా నుంచి అత్యధిక ప్రాజెక్టులు నామినేట్ అయ్యేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సహించాలని, జాతీయ స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో మన విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్‌అడిషనల్ కో-ఆర్డినేటర్ జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టాలో, వాటిని ఏ విధంగా చేయాలో, విద్యార్థులను ఏ విధంగా సిద్ధం చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి పి.రాజారావు, రిసోర్స్ పర్సన్స్ టీవీఎస్ చంద్రశేఖరరావు, ఎస్‌జేజీవీ సూర్యనారాయణ, వదివి జానకిరామ్ పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో ఫొటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్

సిరిపురం, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించే ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. గురువారం జీవీఎంసీ కమిషనర్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వై.రామకృష్ణ, కార్యదర్శి ఎండీ నవాజ్, జీవీఎంసీ పీఆర్వో నాగేశ్వరరావు పలువురు ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు. వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా విశాఖ మ్యూజియం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఈ కార్యక్రమం ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వేణు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి శరత్ కుమార్, కమిటీ సభ్యులు నాగు, గోపికృష్ణ,రాజేష్, మురళీ, నగేష్, రాజా పాల్గొన్నారు.

ఏయూలో సెమినార్

విశాఖపట్నం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శాస్త్రవిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని డీఎస్‌సీ పూర్వకార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో సెమినార్ హాలులో గురువారం నిర్వహించిన ఆచార్య ఎండోమెంట్ లెక్చర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్లానెట్ అండ్ హ్యూమన్ వెల్ బీయింగ్ త్రూ సస్టైనబుల్ కెమికల్ అప్రోచ్ అనే అంశంపై మాట్లాడారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ గొలగాని మంగవేణి

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ లోని ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులో రూ.13 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారులకు కార్పొరేటరు గొలగాని మంగవేణి గురువారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ నిధులతో కాలనీల్లోని రహదారులను నిర్మించనున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలారావు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



కరపత్రాలను అందజేస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అందించడం కూటమి ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 10వ వార్డులో టీడీపీ వార్డు ఇన్‌చార్జి మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఎస్‌బిజీ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి గత ఏడాదిగా నిర్వహించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల వేళ తాము ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాపరుద్ర, టీడీపీ 10వ వార్డు అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, నేతలు దొంతల రమణ, బండి రాజా రమేష్, మద్దిల రాజేష్, టీడీపీ 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

- 21 రోజులకు రూ.13,42,225 ఆదాయం



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో డీవీవీ ప్రసాదరావు, ఫ్యామిలీ మెంబర్ టీఆర్ చోళన్

సిరిపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీలను గురువారం లెక్కించారు. గడిచిన 21 రోజులకు రూ.13,42,225 ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో డీవీవీ ప్రసాదరావు, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టీఆర్ చోళన్ తెలిపారు. వెండి000.143.600గ్రాములు, యూఎస్‌ఏ డాలర్స్ 165, ఖతర్ రీయల్స్ 20, చైనా యువాన్ 1 లభించినట్టు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్, శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, శివజ్యోతి సేవా సభ్యులు, ఆలయ సిబ్బంది డీఎస్ ప్రసాద్, జి. గోవిందరెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ స్పోర్ట్స్ మీట్ జెర్సీ ఆవిష్కరణ



జెర్సీని ఆవిష్కరిస్తున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్, కమిషనర్ విశ్వనాథన్

సిరిపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వీఎంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ఉద్యోగుల క్రీడా పోటీలకు గురువారం జెర్సీలను ఆవిష్కరించారు. వీఎంఆర్‌డీఏ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ జెర్సీలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ 9న ప్రారంభమయ్యే క్రీడా ఉత్సవంలో క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని విభాగాలకు చెందిన 200మంది ఉద్యోగులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వరరావు, రవికుమార్,ప్రసాద్, హేమంత్, ఈశ్వరరావు, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

వినాయక చవితికి రాట పూజ

మురళీనగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల మొదలుపెడుతూ బర్మాక్యాంప్ శ్రీనివాసనగర్‌లో రాట మహోత్సవం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నార్త్ నియోజకవర్గ నాయకుడు సునీల్ కుమార్ అతిథిగా హాజరై రాట వేసి ఉత్సవాన్ని ఆరంభించారు. ప్రాథమిక పాఠశాల సమీపంలో పూజా మండపాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 27న చవితి నవరాత్రులు మొదలవుతాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు.

29వ వార్డుకు 175 వీధి దీపాలు మంజూరు



విద్యుత్ దీపాన్ని అమరుస్తున్న కార్మికుడు

మహారాణిపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 29వ వార్డుకు 175 వీధి దీపాలు, 100 కరెంట్ స్తంభాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ పలు ప్రాంతాల్లో పర్యటించి వాటి ఏర్పాటు పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డులో విద్యుత్ దీపాలు మంజూరు అవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో దేవమాత నవ దిన ప్రార్థనలు

జ్ఞానాపురం, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): స్థానిక పునీతపేతురు దేవాలయంలో జరుగుతున్న దేవమాత మోక్షారోపణ మహోత్సవాల్లో భాగంగా గురువారం ద్రాక్షారామం నుంచి పి.జోసఫ్ ప్రభాకర్ వచ్చి భక్తులకు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దివ్య బలిపూజ జరిపారు.

కొమ్మలు తొలగించేదెన్నడో?



రోడ్డుపై పోగు వేసిన చెట్ల కొమ్మలు

అక్కయ్యపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 26వ వార్డు 80 అడుగుల రోడ్డులో చెట్ల కొమ్మలు నరికి వదిలేశారు. వారం క్రితం వెంకటేశ్వర టవర్స్ రమ్యసదన్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న రోడ్డులో చెట్ల కొమ్మలు నరికి అక్కడే వదిలేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చెట్ల కొమ్మలను తొలగించే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సీతంపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో వెన్నెల ట్రస్ట్‌ని స్థాపించాలమని ట్రస్ట్ చైర్మన్ సదాశివుని రవితేజ అన్నారు. ఆడపిల్లల సంరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సమాజంలో గొప్ప వ్యక్తులుగా నిలపాలని కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసున్న ఆడపిల్లలకు తోడు నీడగా నిలవాలనే ఆలోచనతో ట్రస్ట్‌ను స్థాపించామని తెలిపారు. సంస్థ ద్వారా విద్య, వైద్యం సంరక్షణ ఉచితంగా అందిస్తామన్నారు. 'అ అంటే అనాథలు కాదు - ఆ అంటే ఆత్మీయత' అనే నినాదంతో ఈనెల 16న సిరిపురంలో ఉన్న వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

విశాఖపట్నం, స్పోర్ట్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శుక్రవారం నుంచి వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్టు డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు తెలిపారు. కొమ్మాది శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ టోర్నీలు శుక్రవారం జరుగుతాయన్నారు. చంద్రపాలెం హైస్కూల్‌లో బాస్కెట్‌బాల్, బుల్లయ్య కాలేజీలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు శనివారం నిర్వహిస్తారన్నారు.



పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



జాతరను తలపిస్తున్న పూర్ణామార్కెట్ మెయిన్‌రోడ్డు

కొనుగోలుదారులతో కిక్కిరిసిన పూర్ణామార్కెట్

- శ్రావణ శుక్రవారం సందర్భంగా రద్దీ
- జగదాంబ జంక్షన్ నుంచీ ట్రాఫిక్ జామ్
- భారీగా పెరిగిన పూలు, పళ్ల ధరలు

మహారాణిపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం పూర్ణామార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. మహిళలు పూజా సామగ్రి, పళ్లు, పూలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. ఉదయం నుంచే మార్కెట్‌కు జనం పోటెత్తారు. దీంతో జగదాంబ కూడలి నుంచి పూర్ణామార్కెట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డు నిండిపోయింది. ఇదే అదనుగా పూజా సామగ్రి ధరలను వ్యాపారులు పెంచేశారు. పళ్లు, పూల ధరలు దారుణంగా ఉన్నాయని మహిళలు వాపోయారు. చీరల కొనుగోళ్లతో జగదాంబ జంక్షన్‌లోని వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. వన్‌టౌన్ కొత్తరోడ్డు కురుపాం మార్కెట్ వద్ద కాసుల కొనుగోలుతో బంగారం



సీతమ్మధార రైతుబజారులో సందడి

దుకాణాలు కిక్కిరిశాయి. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పెద్దఎత్తున జనం తండోపతండాలుగా మార్కెట్‌కు తరలిరావడంతో రహదారులు నిండిపోయాయి. జగదాంబ, పూర్ణామా ర్కెట్ కొత్తరోడ్డు జంక్షన్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన సిబ్బంది కనిపించలేదు. దీంతో సాయంత్రా నికి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ట్రాఫిక్‌ను నియంత్రించడంలో వన్‌టౌన్ ట్రాఫిక్ సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తాయి.

రైతు బజార్‌లో పండగ వాతావరణం

సీతమ్మధార, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మీ వ్రతం సందర్భంగా స్థానిక రైతు బజార్ వినియోగదారులతో కిటకిటలాడింది. ఈ సం దర్భంగా మార్కెట్‌లో ఏ స్టాల్ చూసినా కొనుగోలుదారులే కనిపించారు. ప్రత్యేకంగా కొబ్బరి కాయలు, పువ్వులు, పండ్లు కొనుగోలు చేయడానికి అధిక సంఖ్యలో జనం తరలి వచ్చారు. కొబ్బరికాయ రూ.40 నుంచి రూ.50కు అమ్మకాలు చేస్తున్నారు. డజను అరటిపళ్లు రూ100, చామంతి పూలు కేజీ రూ.600లు, ఒక కలువ పువ్వు రూ.20, గులాబీ రూ.120 ధరలకు అమ్ముతున్నారు. పండ్లు అధిక ధరలకు అమ్మ కాలు చేస్తున్నారు. ఇక మార్కెట్ బయట తోపు డు బండ్ల వ్యాపారం చేసుకునే చిరువర్తకులు అయితే వారికి నచ్చిన ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. వాహనాలు రోడ్డుపైనే నిలపడంతో ట్రాఫిక్ సమస్య మరింత అధికమైంది.

సోదర భావానికి స్ఫూర్తి రక్షాబంధన్ : సీపీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

డాబాగార్డెన్స్ ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సోదర భావానికి స్ఫూర్తి పవిత్ర రక్షాబంధన్ అన్ని నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా శుభం జరిగేందుకు ఎక్కువ మంది ఈ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సీనియర్ పాత్రికేయుడు ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురికి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడలతో మానవ సంబంధాలు బలోపేతం

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్



జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్‌ను సత్కరించిన నిర్వాహకులు

డాబాగార్డెన్స్ ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానవులు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేస్తాయని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జిల్లా కోర్టులోని న్యాయవాదులకు గురువారం పలు అంశాల్లో క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ న్యాయవాదులకు ఆటవిడుపుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా అవసరమన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఎంకే శ్రీనివాస్, బార్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిపురపు కృష్ణమోహన్, కార్యదర్శి పార్వతీశ్వరనాయుడు, బాలాజీ సంఘం సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అణు విస్ఫోటనంతో అనర్థాలపై విద్యార్థుల ర్యాలీ



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

డాబాగార్డెన్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హిరోషిమా నాగసాకి దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల నుంచి పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.మంజుల మాట్లాడుతూ న్యూక్లియర్ విస్ఫోటనాల వల్ల కలిగే హానీ గురించి, వాటిని ఉపయోగించే అవసరం రాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలని డీఆర్‌ఎంకు వినతి



డీఆర్‌ఎం లలిత్ బోహ్రాతో చర్చిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ నియోజకవర్గంలో కల్పించాల్సిన రైల్వే మౌలిక సదుపాయాలు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు డీఆర్‌ఎం లలిత్ బోహ్రాను గురువారం కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొన్న ఎల్‌సీ గేట్ల సమస్యలను సబ్‌వే నిర్మాణాల ద్వారా సురక్షిత రవాణా మార్గం ఏర్పడిందని అన్నారు. కొత్తపాలెం, చందర్‌నగర్, నరవ నివాసితుల సౌకర్యం కోసం సింహాచలం రైల్వేస్టేషన్‌కు ఇరువైపులా ప్రవేశ ద్వారా లు, టికెట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పా టు చేయాలని కోరారు. సదరం అప్పలనాయుడు శ్మశాన వాటిక వెనుక నుంచి నార్త్ సింహాచలం వరకు ఖాళీగా ఉన్న రైల్వే భూమిని జీవీఎంసీ అనుసందానంతో రోడ్డు విస్తరణ చేయాలని వినతి పత్రంల పేర్కొన్నారు. దయానంద్ నగర్, చాకలి గెడ్డ, ముత్యమాంబ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌లు దాటేందుకు కొత్త సబ్ వే వంతెన లేదా పాదచారుల వంతెన నిర్మించాలని కోరారు. ఎన్‌హెచ్-16 కారిడార్‌ను అనుసరించి బాజీ జంక్షన్ నుంచి కాకానినగర్, విమాన్ నగర్ మీదుగా విమానాశ్రయానికి వెళ్లే రహదారిని 15 నుంచి 20 మీటర్ల వెడల్పు చేయాలని కోరారు.

చెస్ జిల్లా రాపిడ్, బ్లిట్జ్ జట్లకు ఎంపికలు

విశాఖపట్నం, స్పోర్ట్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆల్ విశాఖ చెస్ సంఘం నేతృత్వంలో చైతన్య చెస్ అకాడమీ నిర్వహించనున్న జిల్లా రాపిడ్, బ్లిట్జ్ జట్టు ఎంపిక పోటీలు ఈనెల 10న చాణిక్య డిగ్రీ కాలేజీలో జరగనున్నాయని చెస్ సంఘం కార్యదర్శి మణికంఠరావు తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనడానికి వయసుతో సంబంధం లేదని తెలిపారు. ఈ పోటీల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచినవారు సెప్టెంబరు 13, 14న నంద్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి రాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు శనివారం సాయంత్రం 5 గంటలలోపు 9849371760, 9848460137 నంబర్‌లకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

ఆర్టీఐ యాక్ట్ పోటీలకు నగర వాసి

విశాఖపట్నం, స్పోర్ట్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్(సీసీఈ) నేతృత్వంలో డాక్టర్ వీఎస్.కృష్ణా కాలేజి నిర్వహించిన 'ఆర్టీఐ యాక్ట్ 2025' జోనల్ స్థాయి క్విజ్, డిబేట్ టోర్నీలో మహిళా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. వీఎస్. కృష్ణా కళాశాలో గురువారం నిర్వహించిన క్విజ్ పటీల్లో కె.దీపిక, ఎస్.తులసి, సీహెచ్.జాజి, కె.యమున బహుమతులు పొందారు. డిబేట్ పోటీలో ఎస్.తులసి అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఉమెన్స్ కాలేజి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వాల్తేరు రైల్వేలో హర్ ఘర్ తిరంగ ప్రచారం



రంగోలి పోటీల్లో పాల్గొన్న ఉద్యోగినులు, న్యాయ నిర్ణేతలు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడంలో భాగంగా వాల్తేరు రైల్వేలో హర్ ఘర్ తిరంగ ప్రచార కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. డీఆర్‌ఎం లలిత్ బొహ్రా మార్గదర్శకాల మేరకు వారం రోజులపాటు డివిజన్ వ్యాప్తంగా జరిగే ఈ వేడుకలలో వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొంటారని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఐక్యత, సమాజ స్ఫూర్తిని కలిగించే రంగోలి, వ్యాస రచన, క్విజ్, తిరంగ ఆర్ట్ పెయింటింగ్, తిరంగ కచేరి వంటి పోటీలు నిర్వహించనున్నామన్నారు. దీనిలో భాగంగా గురువారం రైల్ క్లబ్‌లో పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో రైల్వే మహిళా ఉద్యోగినులకు రంగోలి పోటీలు నిర్వహించారు. వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షరాలు జ్యోత్స్న బొహ్రాతోపాటు ఇతర సభ్యులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అలాగే అన్ని వర్గాల ఉద్యోగులకు వ్యాస రచన పోటీలు జరిగాయి.

బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం

కంచరపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చంటి పిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని సీడీపీవో కె.నీలిమ పేర్కొన్నారు. ఆర్పీపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో సీడీపీవో నీలిమ, ఏసీడీపీవో లత బాలింతలకు పలు సూచనలు చేశారు. తల్లిపాలతో బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు ముఖ్యమని అన్నారు. అనంతరం బాలింతలు, గర్భిణులు తీసుకునే పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ మాట్లాడుతూఅంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం నాణ్యమైన ఆహారం అందిస్తోందన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠం

మహారాణిపేట, (ఆంధ్రజ్యోతి): చంటి పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు తల్లిపాలు దోహదపడతాయని ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ సాయి సునీల్ కిశోర్‌క తెలిపారు. కేజీహెచ్ సమీపంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం తల్లిపాలలో పోషక విలువలు, శిశువు ఆరోగ్య అభివృద్ధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, తల్లిపాలు ఇవ్వడంలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పిస్తూ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.



వారోత్సవాల్లో సీడీపీవో నీలిమ, కార్పొరేటర్ రాజశేఖర్

మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి వేగవంతం

... 5వ పేజీ తరువాయి

ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయాలన్నారు.

కన్వేయన్స్ డీడ్‌లకు త్వరితగతిన రిజిస్ట్రేషన్

వివిధ మార్గాల్లో కన్వేయన్స్ డీడ్ (ఆస్తి బదిలీ పత్రం) పొందిన లబ్ధిదారులకు త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయాలని జోనల్ కమిషనర్లు, మండల స్థాయి రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు 30, 45 ద్వారా చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణతోపాటు కన్వేయన్స్ డీడల రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేశారు. జీవో 27 మేరకు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, జీవో 30 ప్రకారం ఆక్రమణల క్రమబద్ధీకరణపై వివరాలు తెలుసుకున్నారు. కన్వేయన్స్ డీడ్‌లకు సంబంధించి రోజుకు 30 రిజిస్ట్రేషన్లు లక్ష్యంతో ప్రతి తహశీల్దారు పనిచేయాలని ఆదేశించారు. మొత్తం ప్రక్రియ రెండు నెలల్లో పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

ఉలిక్కిపడ్డ వన్‌టౌన్

... 5వ పేజీ తరువాయి

శబ్దం వినిపించడంతో ఆ పరిసర ప్రాంతాలవాసులు కంగారుపడ్డారు. ఏం జరిగిందో కొంతసేపు ఎవరికీ అర్థం కాలేదు. పరిసర ప్రాంతాల్లో ఉన్నవారంతా ఆందోళనతో అక్కడకు చేరుకునేసరికి రెండు మృతదేహాలు కనిపించాయి. మరో నలుగురు శరీరాలు పూర్తిగా కాలిపోయి, సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. కొంతసేపు ఎవరూ వారి సమీపంలోకి వెళ్లడానికి సాహసించలేకపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి గాయాలతో రక్తమోడుతున్న వారిని ఆటోలో కేజీహెచ్‌కు తరలించారు. పేలుడు ధాటికి వెల్డింగ్ దుకాణంతోపాటు పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణం, మరో బడ్డీ నామరూపాల్లేకుండా పోయాయి. రోడ్డుపై ఎక్కడచూసినా దుకాణాల్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయి. పేలుడు శబ్దం వన్‌టౌన్ హార్బర్ నుంచి కేజీహెచ్ వరకు, బుక్కావీధి నుంచి చెంగలరావుపేట, పూర్ణామార్కెట్ వరకూ వినిపించింది. కాగా, పేలుడు జరిగిన ప్రాంతంలోకి వెళ్లేందుకు కొందరు ప్రయత్నించడంతో వన్‌టౌన్ సీఐ జీడీబాబు ప్రత్యేక సిబ్బందిని నియమించి నియంత్రించారు. అగ్నిమాపక సిబ్బంది పేలుడు జరిగిన ప్రాంతంలో ఇంకా ఏమైనా సిలిండర్లు పేలే అవకాశం ఉందేమోనని పరిశీలించారు. వెల్డింగ్ దుకాణంలో మూడు ఎల్‌పీజీ సిలిండర్లతోపాటు రెండు ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయి. ఇంకేమైనా పేలుడుకు కారణమైందా? అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తుచేస్తున్నారు.

అవినీతి అనకొండ

... 5వ పేజీ తరువాయి

ఎవరు పోటీ ఉండకూడదని కుట్రతో తనతోపాటు డీఈగా పదోన్నతి పొందిన అధికారిపై లేనిపోని ఫిర్యాదులు చేశారు. ఆ అధికారి ఇప్పటికీ డీఈగానే ఉండగా, శ్రీనివాస్ మాత్రం ఈఈ, ఎస్ఈ, సీఈ, చివరకు ఈఎన్‌సీ వరకూ పదోన్నతులు పొందారు. గత ప్రభుత్వంలో తనకున్న పలుకుబడి ఉపయోగించి పార్వతీపురంలో ఎస్ఈగా పనిచేసిన వ్యక్తిని సస్పెండ్ చేయించడంతోపాటు అక్కడ కార్యాలయాన్ని ఎత్తివేయించారు. ప్రస్తుతం విశాఖలోని ఎస్ఈ కార్యాలయం పరిధిలోకి ఉత్తరాంధ్రలో ఆరు జిల్లాలు ఉండేలా మేనేజ్ చేసుకున్నారు. తనను ఎదిరించి గట్టిగా ప్రశ్నించిన ఒక ఈఈని ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమకు బదిలీ చేశారు. ఇటీవల ఒక ఏఈని సస్పెండ్ చేశారు. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న శ్రీనివాస్ అధికారంలో ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడి ఏసీబీకి చిక్కారు. ఈ నెలలో పదవీ విరమణ చేసేలోగా ఐదు కోట్ల రూపాయలు వసూలు చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఏఈ నుంచి ఈఈ వరకు ప్రతి ఒక్కరికీ లక్ష్యాలు విధించారంటున్నారు. సొమ్ములివ్వని అధికారులపై చర్యలకు ఉపక్రమించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్లను పీడించి లంచాలు వసూలు చేసేవారని ఒకరు ఆరోపించారు. బిల్లు ఆమోదించాలంటే ఒక శాతం ముందుగానే ముట్టజెప్పాలి. విశాఖ ఎస్ఈ కార్యాలయం పరిధిలో ఇటీవల కోట్ల రూపాయిల బిల్లులు మంజూరుచేశారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఈ ఏడాది మార్చిలోగా మంజూరుకాకపోతే తిరిగి సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాలి. కానీ ఆ విషయాన్ని కాంట్రాక్టర్లకు చెప్పలేదు. దీనిపై కొందరు కాంట్రాక్టర్లు ఇటీవల విశాఖ వచ్చిన మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదుచేశారు. కొసమెరుపు ఏమిటంటే...ఏసీబీకి పట్టించిన కాంట్రాక్టర్లు, ఈఎన్‌సీ శ్రీనివాస్ ఒకప్పుడు మంచి మిత్రులు. మిత్రులైనా పైసలు ఇవ్వకపోతే బిల్లు మంజూరుచేసేది లేదని తెగేసి చెప్పడంతో ఏసీబీకి పట్టించేంత వరకూ వెళ్లినట్టు తెలిసింది. కాగా ఏసీబీకి దొరికిన శ్రీనివాస్ వేధింపులు, అక్రమాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని కూటమి పార్టీ సానుభూతిపరుడైన కాంట్రాక్టర్ వెల్లడించారు.

మార్కెట్లు కిటకిట

... 5వ పేజీ తరువాయి



కొనుగోలుదారులతో రద్దీగా బంగారం దుకాణం

రోజుల్లో బంతిపూల దండ ఒక్కొక్కటి రూ.30 చొప్పున అమ్ముతారు. శ్రావణ శుక్రవారం కావడంతో రూ.50 చేసేశారు. సంపెంగ పూలు డజను వంద రూపాయలకు అమ్మారు. అలంకరణకు ఉపయోగించే అరటి మొక్కలు చిన్నవి ఒక్కొక్కటి రూ.50కి విక్రయించారు. కలువ, తామర పూలు ఒక్కొక్కటి రూ.20కి ఇచ్చారు. పూర్ణామార్కెట్‌లో ముత్తయిదువులకు పెట్టే గాజులు, జాకెట్ ముక్కల విక్రయాల వ్యాపారం భారీ ఎత్తున సాగింది.

బంగారు దుకాణాలు కిటకిట

వరలక్ష్మీ వ్రతానికి తప్పనిసరిగా కాసు బంగారం పెట్టాలనే ఆనవాయితీని చాలామంది పాటిస్తారు. బంగారం 22 క్యారెట్లు గ్రాము ధర రూ.9,400 కాగా అదే క్యారెట్‌తో చేసిన కాసును షాపుల్లో రూ.10,500 నుంచి రూ.12 వేల వరకు విక్రయించారు. కాసు తయారీకి కూడా 'వాల్యూ ఎడిషన్' పేరుతో అదనపు మొత్తాలు గుంజారు. కొన్ని షాపులు కేడీఎం అంటూ 24 క్యారెట్ల ధరను వసూలు చేశాయి. ప్రధాన షాపుల్లో గురువారం మధ్యాహ్నానికే గ్రాము బరువు ఉండే కాసులు అయిపోయాయి. మూడు, ఐదు గ్రాముల కాసులు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో చాలామంది నిరుత్సాహంగా వన్‌టౌన్ మార్కెట్‌కు వెళ్లిపోయారు. కాసు బంగారంతో కలుపుకొంటే సగటున ఒక్కో కుటుంబం ఈ వ్రతానికే రూ.15వేల వరకు వెచ్చించింది. నగరంలో బుధ, గురువారాల్లో ఈ పూజ పేరుతో వంద కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని అంచనా.

యాత్రి నివాస్ సిద్ధం

... 5వ పేజీ తరువాయి

నడిచింది. యాత్రీ నివాస్ ఆధునికీకరణ పనులను ఆరు కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించి రూ.12.5 కోట్లకు తీసుకువెళ్లారు. అప్పటి ఏపీటీడీసీ ఇంజనీరింగ్ అధికారులు అనూహ్యంగా ఖర్చు పెంచేశారు. దానిపై అనేక విచారణలు చేపట్టారు. ఎట్టకేలకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో మిగిలిన పనులు పూర్తిచేసి అప్పగించారు.

ఆధునిక వసతులతో

ఆధునికీకరించిన యాత్రీ నివాస్‌లో 42 ఏసీ రూమ్‌లు ఉన్నాయి. ఏసీ సూట్, ఏసీ డీలక్స్, ఏసీ ఎగ్జిక్యూటివ్ రూమ్‌లుగా విభజించారు. ఎగ్జిక్యూటివ్ రూమ్ రూ.3920కే ఇస్తున్నారు. ఏసీ డీలక్స్‌లో నలుగురు ఉంటే రూ.5,600 తీసుకుంటున్నారు. ఉండే మనుషులను బట్టి టారిఫ్ నిర్ణయిస్తున్నారు. రెస్టారెంట్, బార్, సమావేశ మందిరం వంటి వసతులు సమకూర్చారు. దీనిని పర్యాటక శాఖా మంత్రితో ప్రారంభింపజేయాలని యోచిస్తున్నారు. ఈలోగా పర్యాటకులు ఎవరైనా వచ్చి ఉంటామంటే...తాత్కాలికంగా రూమ్‌లు అద్దెకు ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఏపీటీడీసీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బుక్ చేసుకోవచ్చు. వారం, పది రోజుల్లో దీనిని అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉందని పర్యాటక శాఖ వర్గాలు చెబుతున్నాయి.

దసరా నాటికి రైల్వే జోన్ ఆపరేషన్

... 5వ పేజీ తరువాయి

వివరించారు. తిరుపతికి రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైలు, బెంగళూరుకు సాయంత్రం బయలుదేరేలా వందేభారత్ స్లీపర్ రైలు, విజయవాడ, గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ రైలు వేయాలని కోరారు. వీటి వల్ల అనేక జిల్లాలకు కనెక్టివిటీ లభిస్తుందన్నారు.

రైతుబజార్‌లో మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాస్‌కిరణ్ తనిఖీలు

పెదవాల్తేరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానికరైతుబజార్‌లో మార్కెటింగ్‌శాఖ డి.డి. శ్రీనివాస్‌కిరణ్ గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. బజార్‌లో ఉన్న ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి రైతుల గుర్తింపు కార్డులు పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. రైతుబజార్‌లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, ఎవరైనా ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతుబజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. వినియోగదారుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్టేట్ ఆధికారి సత్యకళ, లోవరాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 48, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 32, పచ్చిమిర్చి 66, కాకరకాయలు 32, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 16, క్యారెట్ 42,దొండకాయలు 34, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 26, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60,బద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 78, కీరదోస 30, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 36, చిలగడదుంపలు 44, కంద 42, దేముడు చిక్కుడు 90, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీనా (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190



ఎంవీపీ కాలనీ : రద్దీగా ఉన్న రైతు బజార్



పువ్వుల స్టాళ్ల వద్ద కొనుగోలుదారులు



ఆరిలోవ : పండ్ల దుకాణం వద్ద సందడి

బజార్లకు శ్రావణ కళ

- వరలక్ష్మీ వ్రత సామగ్రి కోసం భారీగా తరలి వచ్చిన కొనుగోలుదారులు
- అధిక ధరలకు విక్రయాలు

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రి కోసం వినియోగదారులు భారీ సంఖ్యలో తరలి రావడంతో రైతు బజార్‌లో విపరీతమైన రద్దీ నెలకొంది. బజార్‌లో క్రయవిక్రయాల సందడి నెలకొనగా, రైతు బజార్ ఎదురు రోడ్డులో మరింత రద్దీ ఏర్పడి, వాహన రాకపోకలకే కాకుండా పాదచారులకు సైతం ఇబ్బందిగా మారింది. గురువారం ఉదయం నుంచి రద్దీగా ఉన్నా, ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎంవీపీ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి టీటీడీ కూడలి వరకూ రహదారికి ఓ పక్క పండ్ల దుకాణాలు, బడ్డీలతో నిండిపోయింది. ఇక్కడి కొనుగోళ్లతో సహజంగానే రద్దీ ఉంటుంది. మరో పక్క వ్యాపార సముదాయాలకు వచ్చే వాహనాల పార్కింగ్‌తో పాటు అక్కడక్కడా అనధికారి బడ్లు, దుకాణాలు ఏర్పాటు చేయడంతో మరింత రద్దీ ఏర్పడింది. కనీసం అవసరం లేని వారు ఈ దారిలోకి రాకుండా, ఇరువైపులా పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. రైతు బజార్‌లో తెల్లవారు జాము నుంచే విపరీతమైన రద్దీ ఏర్పడింది. రాత్రి వరకూ కొనసాగింది. ముఖ్యంగా అరటిపండ్లు, కొబ్బరి కాయలు, పువ్వులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ రద్దీలో చాలా మంది వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాల తాళాలను పడేసుకోవడంతో, ఈవో కార్యాలయం వద్ద ఫిర్యాదు చేశారు. కొందరి తాళాలు దొరికాయని వినియోగదారులే కార్యాలయంలో అప్పగించారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వరలక్ష్మి వ్రతం నేపథ్యంలో పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన భక్తులతో ఆరిలోవ మార్కెట్ గురువారం కిటకిటలాడింది. పూజకు కావాల్సిన పువ్వులు, పండ్లు, పూజా సామగ్రి వంటివి కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు అధికంగా విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆయా సామగ్రి అమ్మకాలు సాగించిన వ్యాపారులు ధరలకు విపరీతంగా పెంచేశారని కొనుగోలుదారులు వాపోయారు. కేవలం 5 చామంతి పువ్వులు రూ.20, కొబ్బరికాయ రూ40, అరటి పండ్లు డజను రూ.90, చిన్న గరిక పూస కట్ట రూ.10 ధర పలికాయి. ఇలా ధరలు అధికంగా ఉండడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తారు. అయితే తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇలాంటి సమయాల్లో ధరల నియంత్రణకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఎంవీపీ కాలనీ : రైతుబజార్ ఆవరణ నిండిపోయిన వాహనాలు

పెదవాల్తేర్‌లో..

పెదవాల్తేరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం పురష్కరించుకుని పెదవాల్తేర్ రైతుబజార్ గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలు నిమిత్తం అధిక సంఖ్యలో కొనుగోలుదారులు వచ్చారు. దీంతో కొబ్బరికాయలు, పండ్లు, పువ్వుల కౌంటర్లు వినియోగదారులతో రద్దీగా కనిపించాయి. మహిళలు చామంతి, గులాబీ, సంపంగి, మల్లిపువ్వులు తదితర పూలను కొనుగోలు చేశారు.పలువురు రైతులు పత్రి, ఇతర పూజా సామగ్రి, కిరాణా కౌంటర్లలో పంప్పులు, నేయి విక్రయించారు.

28న సెయింట్ ఏఐ ల్యాబ్స్ ప్రారంభోత్సవం

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ రాక



గంటా రవితేజకు యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందిస్తున్న మంత్రి నారా లోకేశ్

భీమునిపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్ ఈ నెల 28న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సీఎస్ఆర్ కింద దశలవారీగా రూ.8 కోట్ల నిధులతో సెయింట్ కంపెనీ ఏఐ ల్యాబ్స్ నెలకొల్పనుందని ఆయన తెలిపారు. జిల్లాలో 50 పాఠశాలల్లో 7వ తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐసీటీ టూల్స్, ఎల్‌వోటీ రోబోటిక్స్ కిట్స్ ద్వారా నాణ్యమైన డిజిటల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. వీటిలో 28 పాఠశాలలు భీమిలి నియోజకవర్గంలోనే ఉండడం విశేషమన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 25 వేల మంది విద్యార్థులు, 200 మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా గురువారం అమరావతిలో మంత్రి లోకేశ్‌ను ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఛైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర పుస్తకాన్ని గంటా రవితేజకు లోకేశ్ అందజేశారు.

'మహిళలు గైనిక్ పరీక్షలు చేయించుకోవాలి'

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రెగ్యులర్‌గా గైనిక్‌కు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం వల్ల గర్భాశయ క్యాన్సర్ వంటివి ప్రారంభ దశలోనే గుర్తించేఅవకాశం ఉంటుందని డాక్టర్ ఎంవీఆర్ శైలజ అన్నారు. ఎంవీపి కాలనీలోని సమతా కళాశాలలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

15వ వార్డులో రూ.90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, కార్పొరేటర్ శ్రీవిద్య, రవికుమార్ తదితరులు

వెంకోజీపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డులోని సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో రూ.90 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మెట్లు, డ్రైనేజీ ఆధునీకరణ పనులు గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండవాలు ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులను ప్రారంభించామని, ఇప్పుడు కొండప్రాంత వాసులకు మెట్లు, డ్రైనేజీలు ఆధునీకరణను చేపట్టనున్నట్టు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, జీవీఎంసీ ఈఈ గంగాధర్, డీఈ విజయ్‌కుమార్, జనసేన వార్డు అధ్యక్షురాలు ఎడ్ల కళావతి, సింహాద్రిపురం గ్రామపెద్దలు, లక్ష్మీనరసింహనగర్ పెద్దలు, టీడీపీ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్గత సామర్థ్యాలు పెంపొందేలా బోధన చేయాలి

- విద్యా శాఖ ఆర్జేడీ విజయ్‌భాస్కర్



సైన్స్ ప్రాజెక్టుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ విజయ్‌కుమార్, డీఈవో ప్రేమ్‌కుమార్ తదితరులు

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లోని అంతర్గత సామర్థ్యాలు పెంపొందించే దిశగా ఉపాధ్యాయులను బోధన చేయాలని జోన్-1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన ఇన్‌స్పైర్ మనక్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. అప్పుడు వారిలో పరిశోధన, పరిశీలన వంటి అభిరుచులు ఏర్పడతాయన్నారు. ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులకు చక్కని మార్గదర్శకత్వం వహించి, సృజనాత్మకంగా ఆలోచించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ప్రాజెక్టులు నామినేట్ చేయడం విధిగా చేయాలన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా నుంచి అత్యధిక ప్రాజెక్టులు నామినేట్ అయ్యేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సహించాలని, జాతీయ స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో మన విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రోత్సహిం,చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్‌అడిషనల్ కో-ఆర్డినేటర్ జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టాలో, వాటిని ఏ విధంగా చేయాలో, విద్యార్థులను ఏ విధంగా సిద్ధం చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి పి.రాజారావు, రిసోర్స్ పర్సన్స్ టీవీఎస్ చంద్రశేఖరరావు, ఎస్‌జేజీవీ సూర్యనారాయణ, వదివి జానకిరామ్ పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో ఫొటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్

సిరిపురం, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించే ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. గురువారం జీవీఎంసీ కమిషనర్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వై.రామకృష్ణ, కార్యదర్శి ఎండీ నవాజ్, జీవీఎంసీ పీఆర్వో నాగేశ్వరరావు పలువురు ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు. వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా విశాఖ మ్యూజియం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఈ కార్యక్రమం ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వేణు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి శరత్ కుమార్, కమిటీ సభ్యులు నాగు, గోపికృష్ణ,రాజేష్, మురళీ, నగేష్, రాజా పాల్గొన్నారు.

ఏయూలో సెమినార్

విశాఖపట్నం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శాస్త్రవిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని డీఎస్‌సీ పూర్వకార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో సెమినార్ హాలులో గురువారం నిర్వహించిన ఆచార్య ఎండోమెంట్ లెక్చర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్లానెట్ అండ్ హ్యూమన్ వెల్ బీయింగ్ త్రూ సస్టెనబుల్ కెమికల్ అప్రోచ్ అనే అంశంపై మాట్లాడారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ గొలగాని మంగవేణి

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ లోని ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులో రూ.13 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారులకు కార్పొరేటరు గొలగాని మంగవేణి గురువారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ నిధులతో కాలనీల్లోని రహదారులను నిర్మించనున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలారావు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



కరపత్రాలను అందజేస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అందించడం కూటమి ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 10వ వార్డులో టీడీపీ వార్డు ఇన్‌చార్జి మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఎస్‌బిజీ నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి గత ఏడాదిగా నిర్వహించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల వేళ తాము ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాపరుద్ర, టీడీపీ 10వ వార్డు అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, నేతలు దొంతల రమణ, బండి రాజా రమేష్, మద్దిల రాజేష్, టీడీపీ 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

- 21 రోజులకు రూ.13,42,225 ఆదాయం



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో డీవీవీ ప్రసాదరావు, ఫ్యామిలీ మెంబర్ టీఆర్ చోళన్

సిరిపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీలను గురువారం లెక్కించారు. గడిచిన 21 రోజులకు రూ.13,42,225 ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో డీవీవీ ప్రసాదరావు, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టీఆర్ చోళన్ తెలిపారు. వెండి000.143.600గ్రాములు, యూఎస్‌ఏ డాలర్స్ 165, ఖతర్ రీయల్స్ 20, చైనా యువాన్ 1 లభించినట్టు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్, శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, శివజ్యోతి సేవా సభ్యులు, ఆలయ సిబ్బంది డీఎస్ ప్రసాద్, జి. గోవిందరెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ స్పోర్ట్స్ మీట్ జెర్సీ ఆవిష్కరణ



జెర్సీని ఆవిష్కరిస్తున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్, కమిషనర్ విశ్వనాథన్

సిరిపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వీఎంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ఉద్యోగుల క్రీడా పోటీలకు గురువారం జెర్సీలను ఆవిష్కరించారు. వీఎంఆర్‌డీఏ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ జెర్సీలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ 9న ప్రారంభమయ్యే క్రీడా ఉత్సవంలో క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని విభాగాలకు చెందిన 200మంది ఉద్యోగులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వరరావు, రవికుమార్‌ప్రసాద్, హేమంత్, ఈశ్వరరావు, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

వినాయక చవితికి రాట పూజ

మురళీనగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల మొదలుపెడుతూ బర్మాక్యాంప్ శ్రీనివాసనగర్‌లో రాట మహోత్సవం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నార్త్ నియోజకవర్గ నాయకుడు సునీల్ కుమార్ అతిథిగా హాజరై రాట వేసి ఉత్సవాన్ని ఆరంభించారు. ప్రాథమిక పాఠశాల సమీపంలో పూజా మండపాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 27న చవితి నవరాత్రులు మొదలవుతాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు.

29వ వార్డుకు 175 వీధి దీపాలు మంజూరు


విద్యుత్ దీపాన్ని అమరుస్తున్న కార్మికుడు

మహారాణిపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 29వ వార్డుకు 175 వీధి దీపాలు, 100 కరెంట్ స్తంభాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ పలు ప్రాంతాల్లో పర్యటించి వాటి ఏర్పాటు పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డులో విద్యుత్ దీపాలు మంజూరు అవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో దేవమాత నవ దిన ప్రార్థనలు

జ్ఞానాపురం, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): స్థానిక పునీతపేతురు దేవాలయంలో జరుగుతున్న దేవమాత మోక్షారోపణ మహోత్సవాల్లో భాగంగా గురువారం ద్రాక్షారామం నుంచి పి.జోసఫ్ ప్రభాకర్ వచ్చి భక్తులకు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దివ్య బలిపూజ జరిపారు.

కొమ్మలు తొలగించేదెన్నడో?


రోడుపై పోగు వేసిన చెట్ల కొమ్మలు

అక్కయ్యపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 26వ వార్డు 80 అడుగుల రోడ్డులో చెట్ల కొమ్మలు నరికి వదిలేశారు. వారం క్రితం వెంకటేశ్వర టవర్స్ రమ్యసదన్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న రోడ్డులో చెట్ల కొమ్మలు నరికి అక్కడే వదిలేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చెట్ల కొమ్మలను తొలగించే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సీతంపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో వెన్నెల ట్రస్ట్‌ని స్థాపించామని ట్రస్ట్ చైర్మన్ సదాశివుని రవితేజ అన్నారు. ఆడపిల్లల సంరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సమాజంలో గొప్ప వ్యక్తులుగా నిలపాలని కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసున్న ఆడపిల్లలకు తోడు నీడగా నిలవాలనే ఆలోచనతో ట్రస్ట్‌ను స్థాపించామని తెలిపారు. సంస్థ ద్వారా విద్య, వైద్యం సంరక్షణ ఉచితంగా అందిస్తామన్నారు. 'అ అంటే అనాథలు కాదు - ఆ అంటే ఆత్మీయత' అనే నినాదంతో ఈనెల 16న సిరిపురంలో ఉన్న వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

విశాఖపట్నం, స్పోర్ట్సు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శుక్రవారం నుంచి వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్టు డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు తెలిపారు. కొమ్మాది శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ టోర్నీలు శుక్రవారం జరుగుతాయన్నారు. చంద్రపాలెం హైస్కూల్‌లో బాస్కెట్‌బాల్, బుల్లయ్య కాలేజీలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు శనివారం నిర్వహిస్తారన్నారు.


పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న వినియోగదారులు


జాతరను తలపిస్తున్న పూర్ణామార్కెట్ మెయిన్‌రోడ్డు

కొనుగోలుదారులతో కిక్కిరిసిన పూర్ణామార్కెట్

- శ్రావణ శుక్రవారం సందర్భంగా రద్దీ
- జగదాంబ జంక్షన్ నుంచీ ట్రాఫిక్ జామ్
- భారీగా పెరిగిన పూలు, పళ్ల ధరలు

మహారాణిపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం పూర్ణామార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. మహిళలు పూజా సామగ్రి, పళ్లు, పూలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. ఉదయం నుంచే మార్కెట్‌కు జనం పోటెత్తారు. దీంతో జగదాంబ కూడలి నుంచి పూర్ణామార్కెట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డు నిండిపోయింది. ఇదే అదనుగా పూజా సామగ్రి ధరలను వ్యాపారులు పెంచేశారు. పళ్లు, పూల ధరలు దారుణంగా ఉన్నాయని మహిళలు వాపోయారు. చీరల కొనుగోళ్లతో జగదాంబ జంక్షన్‌లోని వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. వన్‌టౌన్ కొత్తరోడ్డు కురుపాం మార్కెట్ వద్ద కాసుల కొనుగోలుతో బంగారం


సీతమ్మధార రైతుబజారులో సందడి

దుకాణాలు కిక్కిరిశాయి. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పెద్దఎత్తున జనం తండోపతండాలుగా మార్కెట్‌కు తరలిరావడంతో రహదారులు నిండిపోయాయి. జగదాంబ, పూర్ణామా ర్కెట్ కొత్తరోడ్డు జంక్షన్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన సిబ్బంది కనిపించలేదు. దీంతో సాయంత్రా నికి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ట్రాఫిక్‌ను నియంత్రించడంలో వన్‌టౌన్ ట్రాఫిక్ సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తాయి.

రైతు బజార్‌లో పండగ వాతావరణం

సీతమ్మధార, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మి వ్రతం సందర్భంగా స్థానిక రైతు బజార్ వినియోగదారులతో కిటకిటలాడింది. ఈ సం దర్భంగా మార్కెట్‌లో ఏ స్టాల్ చూసినా కొనుగోలుదారులే కనిపించారు. ప్రత్యేకంగా కొబ్బరి కాయలు, పువ్వులు, పండ్లు కొనుగోలు చేయడానికి అధిక సంఖ్యలో జనం తరలి వచ్చారు. కొబ్బరికాయ రూ.40 నుంచి రూ.50కు అమ్మకాలు చేస్తున్నారు. డజను అరటిపళ్లు రూ100, చామంతి పూలు కేజీ రూ.600లు, ఒక కలువ పువ్వు రూ.20, గులాబీ రూ.120 ధరలకు అమ్ముతున్నారు. పండ్లు అధిక ధరలకు అమ్మ కాలు చేస్తున్నారు. ఇక మార్కెట్ బయట తోపు డు బండ్ల వ్యాపారం చేసుకునే చిరువర్తకులు అయితే వారికి నచ్చిన ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. వాహనాలు రోడ్డుపైనే నిలపడంతో ట్రాఫిక్ సమస్య మరింత అధికమైంది.

సోదర భావానికి స్ఫూర్తి రక్షాబంధన్ : సీపీ


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

డాబాగార్డెన్స్ ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సోదర భావానికి స్ఫూర్తి పవిత్ర రక్షాబంధన్ అని నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా శుభం జరిగేందుకు ఎక్కువ మంది ఈ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సీనియర్ పాత్రికేయుడు ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురికి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడలతో మానవ సంబంధాలు బలోపేతం

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్


జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్‌ను సత్కరించిన నిర్వాహకులు

డాబాగార్డెన్స్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానవులు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేస్తాయని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జిల్లా కోర్టులోని న్యాయవాదులకు గురువారం పలు అంశాల్లో క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ న్యాయవాదులకు ఆటవిడుపుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా అవసరమన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఎంకే శ్రీనివాస్, బార్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిపురపు కృష్ణమోహన్, కార్యదర్శి పార్వతీశ్వరనాయుడు, బాలాజీ సంఘం సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అణు విస్ఫోటనంతో అనర్థాలపై విద్యార్థుల ర్యాలీ



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

డాబాగార్డెన్స్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హిరోషిమా నాగసాకి దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల నుంచి పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.మంజుల మాట్లాడుతూ న్యూక్లియర్ విస్ఫోటనాల వల్ల కలిగే హానీ గురించి, వాటిని ఉపయోగించే అవసరం రాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలని డీఆర్‌ఎంకు వినతి


డీఆర్‌ఎం లలిత్ బోహ్రాతో చర్చిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ నియోజకవర్గంలో కల్పించాల్సిన రైల్వే మౌలిక సదుపాయాలు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు డీఆర్‌ఎం లలిత్ బోహ్రాను గురువారం కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొన్న ఎల్‌సీ గేట్ల సమస్యలను సబ్‌వే నిర్మాణాల ద్వారా సురక్షిత రవాణా మార్గం ఏర్పడిందని అన్నారు. కొత్తపాలెం, చందర్‌నగర్, నరవ నివాసితుల సౌకర్యం కోసం సింహాచలం రైల్వేస్టేషన్‌కు ఇరువైపులా ప్రవేశ ద్వారా లు, టికెట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పా టు చేయాలని కోరారు. సదరం అప్పలనాయుడు శ్మశాన వాటిక వెనుక నుంచి నార్త్ సింహాచలం వరకు ఖాళీగా ఉన్న రైల్వే భూమిని జీవీఎంసీ అనుసంధానంతో రోడ్డు విస్తరణ చేయాలని వినతి పత్రంలు పేర్కొన్నారు. దయానంద్ నగర్, చాకలి గెడ్డ, ముత్యమాంబ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌లు దాటేందుకు కొత్త సబ్ వే వంతెన లేదా పాదచారుల వంతెన నిర్మించాలని కోరారు. ఎన్‌హెచ్-16 కారిడార్‌ను అనుసరించి బాజీ జంక్షన్ నుంచి కాకానినగర్, విమాన్ నగర్ మీదుగా విమానాశ్రయానికి వెళ్లే రహదారిని 15 నుంచి 20 మీటర్ల వెడల్పు చేయాలని కోరారు.

చెస్ జిల్లా రాపిడ్, బ్లిట్జ్ జట్లకు ఎంపికలు

విశాఖపట్నం, స్పోర్ట్సు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆల్ విశాఖ చెస్ సంఘం నేతృత్వంలో చైతన్య చెస్ అకాడమీ నిర్వహించనున్న జిల్లా రాపిడ్, బ్లిట్జ్ జట్టు ఎంపిక పోటీలు ఈనెల 10న చాణిక్య డిగ్రీ కాలేజీలో జరగనున్నాయని చెస్ సంఘం కార్యదర్శి మణికంఠరావు తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనడానికి వయసుతో సంబంధం లేదని తెలిపారు. ఈ పోటీల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచినవారు సెప్టెంబరు 13, 14న నంద్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి రాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు శనివారం సాయంత్రం 5 గంటలలోపు 9849371760, 9848460137 నంబర్‌లకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

ఆర్టీఐ యాక్ట్ పోటీలకు నగర వాసి

విశాఖపట్నం, స్పోర్ట్సు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్(సీసీఈ) నేతృత్వంలో డాక్టర్ వీఎస్.కృష్ణా కాలేజి నిర్వహించిన 'ఆర్టీఐ యాక్ట్ 2025' జోనల్ స్థాయి క్విజ్, డిబేట్ టోర్నీలో మహిళా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. వీఎస్. కృష్ణా కళాశాలలో గురువారం నిర్వహించిన క్విజ్ పటీల్లో కె.దీపిక, ఎస్.తులసి, సీహెచ్.జాజి, కె.యమున బహుమతులు పొందారు. డిబేట్ పోటీలో ఎస్.తులసి అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఉమెన్స్ కాలేజి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వాల్తేరు రైల్వేలో హర్ ఘర్ తిరంగ ప్రచారం


రంగోలి పోటీల్లో పాల్గొన్న ఉద్యోగినులు, న్యాయ నిర్ణేతలు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడంలో భాగంగా వాల్తేరు రైల్వేలో హర్ ఘర్ తిరంగ ప్రచార కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. డీఆర్‌ఎం లలిత్ బొహ్రా మార్గదర్శకాల మేరకు వారం రోజులపాటు డివిజన్ వ్యాప్తంగా జరిగే ఈ వేడుకలలో వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొంటారని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఐక్యత, సమాజ స్ఫూర్తిని కలిగించే రంగోలి, వ్యాస రచన, క్విజ్, తిరంగ ఆర్ట్ పెయింటింగ్, తిరంగ కచేరి వంటి పోటీలు నిర్వహించనున్నామన్నారు. దీనిలో భాగంగా గురువారం రైల్ క్లబ్‌లో పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో రైల్వే మహిళా ఉద్యోగినులకు రంగోలి పోటీలు నిర్వహించారు. వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న బొహ్రాతోపాటు ఇతర సభ్యులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అలాగే అన్ని వర్గాల ఉద్యోగులకు వ్యాస రచన పోటీలు జరిగాయి.

బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం

కంచరపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చంటి పిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని సీడీపీవో కె.నీలిమ పేర్కొన్నారు. ఆర్పీపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో సీడీపీవో నీలిమ, ఏసీడీపీవో లత బాలింతలకు పలు సూచనలు చేశారు. తల్లిపాలతో బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు ముఖ్యమని అన్నారు. అనంతరం బాలింతలు, గర్భిణులు తీసుకునే పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ మాట్లాడుతూఅంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం నాణ్యమైన ఆహారం అందిస్తోందన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠం

మహారాణిపేట, (ఆంధ్రజ్యోతి): చంటి పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు తల్లిపాలు దోహదపడతాయని ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ సాయి సునీల్ కిశోర్‌క తెలిపారు. కేజీహెచ్ సమీపంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం తల్లిపాలలో పోషక


వారోత్సవాల్లో సీడీపీవో నీలిమ, కార్పొరేటర్ రాజశేఖర్

విలువలు, శిశువు ఆరోగ్య అభివృద్ధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, తల్లిపాలు ఇవ్వడంలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పిస్తూ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి వేగవంతం

... 5వ పేజీ తరువాయి

ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయాలన్నారు.

కన్వేయన్స్ డీడ్‌లకు త్వరితగతిన రిజిస్ట్రేషన్

వివిధ మార్గాల్లో కన్వేయన్స్ డీడ్ (ఆస్తి బదిలీ పత్రం) పొందిన లబ్ధిదారులకు త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేయాలని జోనల్ కమిషనర్లు, మండల స్థాయి రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు 30, 45 ద్వారా చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణతోపాటు కన్వేయన్స్ డీడల రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ల పరిధిలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేశారు. జీవో 27 మేరకు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, జీవో 30 ప్రకారం ఆక్రమణల క్రమబద్ధీకరణపై వివరాలు తెలుసుకున్నారు. కన్వేయన్స్ డీడ్‌లకు సంబంధించి రోజుకు 30 రిజిస్ట్రేషన్లు లక్ష్యంతో ప్రతి తహశీల్దారు పనిచేయాలని ఆదేశించారు. మొత్తం ప్రక్రియ రెండు నెలల్లో పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

ఉలిక్కిపడ్డ వన్‌టౌన్

... 5వ పేజీ తరువాయి

శబ్దం వినిపించడంతో ఆ పరిసర ప్రాంతాలవాసులు కంగారుపడ్డారు. ఏం జరిగిందో కొంతసేపు ఎవరికీ అర్థం కాలేదు. పరిసర ప్రాంతాల్లో ఉన్నవారంతా ఆందోళనతో అక్కడకు చేరుకునేసరికి రెండు మృతదేహాలు కనిపించాయి. మరో నలుగురు శరీరాలు పూర్తిగా కాలిపోయి, సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. కొంతసేపు ఎవరూ వారి సమీపంలోకి వెళ్లడానికి సాహసించలేకపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి గాయాలతో రక్తమోడుతున్న వారిని ఆటోలో కేజీహెచ్‌కు తరలించారు. పేలుడు ధాటికి వెల్డింగ్ దుకాణంతోపాటు పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణం, మరో బడ్డీ నామరూపాల్లేకుండా పోయాయి. రోడ్డుపై ఎక్కడచూసినా దుకాణాల్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయి. పేలుడు శబ్దం వన్‌టౌన్ హార్బర్ నుంచి కేజీహెచ్ వరకు, బుక్కావీధి నుంచి చెంగలరావుపేట, పూర్ణామార్కెట్ వరకూ వినిపించింది. కాగా, పేలుడు జరిగిన ప్రాంతంలోకి వెళ్లేందుకు కొందరు ప్రయత్నించడంతో వన్‌టౌన్ సీఐ జీడీబాబు ప్రత్యేక సిబ్బందిని నియమించి నియంత్రించారు. అగ్నిమాపక సిబ్బంది పేలుడు జరిగిన ప్రాంతంలో ఇంకా ఏమైనా సిలిండర్లు పేలే అవకాశం ఉందేమోనని పరిశీలించారు. వెల్డింగ్ దుకాణంలో మూడు ఎల్‌పీజీ సిలిండర్లతోపాటు రెండు ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయి. ఇంతకీ ఏమైనా పేలుడుకు కారణమైందా? అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తుచేస్తున్నారు.

అవినీతి అనకొండ

... 5వ పేజీ తరువాయి

ఎవరు పోటీ ఉండకూడదని కుట్రతో తనతోపాటు డీఈగా పదోన్నతి పొందిన అధికారిపై లేనిపోని ఫిర్యాదులు చేశారు. ఆ అధికారి ఇప్పటికీ డీఈగానే ఉండగా, శ్రీనివాస్ మాత్రం ఈఈ, ఎస్ఈ, సీఈ, చివరకు ఈఎన్‌సీ వరకూ పదోన్నతులు పొందారు. గత ప్రభుత్వంలో తనకున్న పలుకుబడి ఉపయోగించి పార్వతీపురంలో ఎస్ఈగా పనిచేసిన వ్యక్తిని సస్పెండ్ చేయించడంతోపాటు అక్కడ కార్యాలయాన్ని ఎత్తివేయించారు. ప్రస్తుతం విశాఖలోని ఎస్ఈ కార్యాలయం పరిధిలోకి ఉత్తరాంధ్రలో ఆరు జిల్లాలు ఉండేలా మేనేజ్ చేసుకున్నారు. తనను ఎదిరించి గట్టిగా ప్రశ్నించిన ఒక ఈఈని ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమకు బదిలీ చేశారు. ఇటీవల ఒక ఏఈని సస్పెండ్ చేశారు. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న శ్రీనివాస్ అధికారంలో ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడి ఏసీబీకి చిక్కారు. ఈ నెలలో పదవీ విరమణ చేసేలోగా ఐదు కోట్ల రూపాయలు వసూలు చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఏఈ నుంచి ఈఈ వరకు ప్రతి ఒక్కరికీ లక్ష్యాలు విధించారంటున్నారు. సొమ్ములివ్వని అధికారులపై చర్యలకు ఉపక్రమించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్లను పీడించి లంచాలు వసూలు చేసేవారని ఒకరు ఆరోపించారు. బిల్లు ఆమోదించాలంటే ఒక శాతం ముందుగానే ముట్టజెప్పాలి. విశాఖ ఎస్ఈ కార్యాలయం పరిధిలో ఇటీవల కోట్ల రూపాయిల బిల్లులు మంజూరుచేశారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఈ ఏడాది మార్చిలోగా మంజూరుకాకపోతే తిరిగి సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాలి. కానీ ఆ విషయాన్ని కాంట్రాక్టర్లకు చెప్పలేదు. దీనిపై కొందరు కాంట్రాక్టర్లు ఇటీవల విశాఖ వచ్చిన మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదుచేశారు. కొసమెరుపు ఏమిటంటే...ఏసీబీకి పట్టించిన కాంట్రాక్టర్లు, ఈఎన్‌సీ శ్రీనివాస్ ఒకప్పుడు మంచి మిత్రులు. మిత్రులైనా పైసలు ఇవ్వకపోతే బిల్లు మంజూరుచేసేది లేదని తెగేసి చెప్పడంతో ఏసీబీకి పట్టించేంత వరకూ వెళ్లినట్టు తెలిసింది. కాగా ఏసీబీకి దొరికిన శ్రీనివాస్ వేధింపులు, అక్రమాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని కూటమి పార్టీ సానుభూతిపరుడైన కాంట్రాక్టర్ వెల్లడించారు.

మార్కెట్లు కిటకిట

... 5వ పేజీ తరువాయి


కొనుగోలుదారులతో రద్దీగా బంగారం దుకాణం

రోజుల్లో బంతిపూల దండ ఒక్కొక్కటి రూ.30 చొప్పున అమ్ముతారు. శ్రావణ శుక్రవారం కావడంతో రూ.50 చేసేశారు. సంపెంగ పూలు డజను వంద రూపాయలకు అమ్మారు. అలంకరణకు ఉపయోగించే అరటి మొక్కలు చిన్నవి ఒక్కొక్కటి రూ.50కి విక్రయించారు. కలువ, తామర పూలు ఒక్కొక్కటి రూ.20కి ఇచ్చారు. పూర్ణామార్కెట్‌లో ముత్తయిదువులకు పెట్టే గాజులు, జాకెట్ ముక్కల విక్రయాల వ్యాపారం భారీ ఎత్తున సాగింది.

బంగారు దుకాణాలు కిటకిట

వరలక్ష్మి వ్రతానికి తప్పనిసరిగా కాసు బంగారం పెట్టాలనే ఆనవాయితీని చాలా మంది పాటిస్తారు. బంగారం 22 క్యారెట్లు గ్రాము ధర రూ.9,400 కాగా అదే క్యారెట్‌తో చేసిన కాసును షాపుల్లో రూ.10,500 నుంచి రూ.12 వేల వరకు విక్రయించారు. కాసు తయారీకి కూడా 'వాల్యూ ఎడిషన్' పేరుతో అదనపు మొత్తాలు గుంజారు. కొన్ని షాపులు కేడీఎం అంటూ 24 క్యారెట్ల ధరను వసూలు చేశాయి. ప్రధాన షాపుల్లో గురువారం మధ్యాహ్నానికే గ్రాము బరువు ఉండే కాసులు అయిపోయాయి. మూడు, ఐదు గ్రాముల కాసులు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో చాలామంది నిరుత్సాహంగా వన్‌టౌన్ మార్కెట్‌కు వెళ్లిపోయారు. కాసు బంగారంతో కలుపుకొంటే సగటున ఒక్కో కుటుంబం ఈ వ్రతానికే రూ.15వేల వరకు వెచ్చించింది. నగరంలో బుధ, గురువారాల్లో ఈ పూజ పేరుతో వంద కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని అంచనా.

యాత్రి నివాస్ సిద్ధం

... 5వ పేజీ తరువాయి

నడిచింది. యాత్రీ నివాస్ ఆధునికీకరణ పనులను ఆరు కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించి రూ.12.5 కోట్లకు తీసుకువెళ్లారు. అప్పటి ఏపీటీడీసీ ఇంజనీరింగ్ అధికారులు అనూహ్యంగా ఖర్చు పెంచేశారు. దానిపై అనేక విచారణలు చేపట్టారు. ఎట్టకేలకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో మిగిలిన పనులు పూర్తిచేసి అప్పగించారు.

ఆధునిక వసతులతో

ఆధునీకరించిన యాత్రీ నివాస్‌లో 42 ఏసీ రూమ్‌లు ఉన్నాయి. ఏసీ సూట్, ఏసీ డీలక్స్, ఏసీ ఎగ్జిక్యూటివ్ రూమ్‌లుగా విభజించారు. ఎగ్జిక్యూటివ్ రూమ్ రూ.3920కే ఇస్తున్నారు. ఏసీ డీలక్స్‌లో నలుగురు ఉంటే రూ.5,600 తీసుకుంటున్నారు. ఉండే మనుషులను బట్టి టారిఫ్ నిర్ణయిస్తున్నారు. రెస్టారెంట్, బార్, సమావేశ మందిరం వంటి వసతులు సమకూర్చారు. దీనిని పర్యాటక శాఖా మంత్రితో ప్రారంభింపజేయాలని యోచిస్తున్నారు. ఈలోగా పర్యాటకులు ఎవరైనా వచ్చి ఉంటామంటే...తాత్కాలికంగా రూమ్‌లు అద్దెకు ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఏపీటీడీసీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బుక్ చేసుకోవచ్చు. వారం, పది రోజుల్లో దీనిని అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉందని పర్యాటక శాఖ వర్గాలు చెబుతున్నాయి.

దసరా నాటికి రైల్వే జోన్ ఆపరేషన్

... 5వ పేజీ తరువాయి

వివరించారు. తిరుపతికి రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైలు, బెంగళూరుకు సాయంత్రం బయలుదేరేలా వందేభారత్ స్లీపర్ రైలు, విజయవాడ, గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ రైలు వేయాలని కోరారు. వీటి వల్ల అనేక జిల్లాలకు కనెక్టివిటీ లభిస్తుందన్నారు.



గాజువాక తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేస్తున్న గోవిందరెడ్డి, తదితరులు

ఆటోనగర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని వినతి

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఏపీఐఐసీ భూ నిర్వాసితులకు తగిన స్థలం కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ గాజువాక తహశీల్దార్ శ్రీనివాస రావుకు 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు. ఆటోనగర్ నిర్వాసితుల కోసం గతంలో 30 ఎకరాలను కేటాయించగా, ఇందులో సుమారు 15 ఎకరాల స్థలం చుక్కవానిపాలెం నిర్వాసిత కాలనీకి కేటాయించారని వివరించారు. మిగిలిన 15 ఎకరాల స్థలాన్ని ప్లాట్లుగా విభజించి నిర్వాసితులకు కేటాయించి వారికి న్యాయం చేయాలన్నారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో కాలనీ నాయకులు నావన సింహాచలం, జి.అప్పారావు తదితరులు ఉన్నారు.

29 మద్యం సీసాలు స్వాధీనం

అగనంపూడి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ దుకాణంపై గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడి వద్ద 29 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ దిబ్బపాలేనికి చెందిన ఈగల రమణ తన కిరాణా షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఆ షాపుపై దాడి చేసినట్టు సీఐ మల్లేశ్వర రావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రహరీ పనుల పరిశీలన

పెందుర్తి-రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 95వ వార్డు పరిధి గొల్లవిల్లివానిపాలెం సమీపంలోని ఎల్ఐసీ కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులను కార్పొరేటర్ ముమ్మన దేముడు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతను పాటించి త్వరితంగా పనులను పూర్తి చేయాలన్నారు. బీజేపీ వార్డు అధ్యక్షుడు చిక్కాల సతీశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాయి, స్థానిక నాయకులు పెంటారావు, తవిటినాయుడు, అప్పలరాజు, కేవీఆర్ లక్ష్మి, భవానీ, తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళి

మల్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్థంతిని గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఠాగూర్ రచనలు మానవత్వానికి, ప్రకృతి రమణీయతకు ప్రసిద్ధి చెందినవన్నారు. నోబుల్ శాంతి బహుమతిని పొందడం ద్వారా ఠాగూర్ భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యామలరావు, అధ్యాపకుడు ప్రసాద్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 48, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 32, పచ్చిమిర్చి 66, కాకరకాయలు 32, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 16, క్యారెట్ 42, దొండకాయలు 34, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 26, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 78, కీరదోస 30, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 36, చిలగడదుంపలు 44, కంద 42, దేముడు చిక్కుడు 90, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న గాజువాక ప్రధాన మార్కెట్



గాజువాకలో కళకళలాడుతున్న బంగారు ఆభరణాల దుకాణం



గోపాలపట్నం రైతు బజారులో కొనుగోలుదారులు

శ్రావణ సందడి

సామాన్యులకు చుక్కలు చూపించిన పూజా సామగ్రి ధరలు

కొనుగోలుదారులతో కిటకిటలాడిన మార్కెట్లు

పూల ధరలకు రెక్కలు...దడ పుట్టించిన పండ్లు..

గాజువాక/గోపాలపట్నం/పెందుర్తి/కూర్మన్నపాలెం, ఆగస్టు 7: శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లోని మార్కెట్లన్నీ పూజా సామగ్రి కొనుగోలుదారులతో గురువారం కిటకిటలాడాయి. బంగారం, వస్త్ర దుకాణాలతోపాటు పండ్లు, పువ్వులు లభించే మార్కెట్లన్నీ రద్దీగా మారాయి. ముఖ్యంగా గాజువాక ప్రధాన మార్కెట్‌తో పాటు గోపాలపట్నం, పెందుర్తిల్లోని రైతు బజార్లతో పాటు కూర్మన్నపాలెం, వడ్లపూడి, శ్రీనగర్, తదితర ప్రాంతాల్లోని ప్రముఖ కూడళ్లలో గల మారెట్లు కొనుగోలుదా రులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా గాజువాక ప్రధాన రహదారి, కణితి రోడ్డు, బీసీ రోడ్డు కొనుగోలుదారులతో నిండిపోయాయి. వరలక్ష్మీదేవి పూజకు సంబంధించిన సామగ్రి మొత్తం గాజువాక



వడ్లపూడి మార్కెట్‌లో విక్రయాలు జరుపుతున్న దుకాణదారులు



పెందుర్తి రైతు బజారు బయట పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

మార్కెట్‌లో లభిస్తుంది కాబట్టి పారిశ్రామిక ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలిరావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

పూల ధరలకు రెక్కలు..

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మార్కెట్లలో పూల ధరలకు రెక్కలొచ్చాయి. పూలదండలు, విడిపువ్వుల ధరలను రెట్టింపు చేసి వ్యాపారులు విక్రయిస్తున్నారు. చామంతి ధర కొనుగోలుదారులకు చెమటలు పట్టిస్తుంటే.. గులాబీల ధర గుండె గుభేల్‌మనిపించాయి. సాధారణ రోజుల్లో పది రూపాయలకు ఇచ్చే చామంతి పువ్వులను ఇప్పుడు ఏకంగా తూకం వేసి, డజన్ల లెక్కన అమ్మడం గమనార్హం! డజను చామంతి పువ్వులు రూ.20 నుంచి 30కు, 50 గ్రాములు రూ.40 నుంచి 50 రూపాయల మధ్య విక్రయించారు. ఇక డజను గులాబీలైతే రూ.50కు, బంతి పూలదండ ఒక్కొక్కటి రూ.50 నుంచి రూ.60, ఇతర పూలదండలను కూడా సైజును బట్టి రూ.150 నుంచి రూ.500 మధ్య ధరల్లో విక్రయించడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఒక కలువ పువ్వు రూ.20 నుంచి రూ.30 మధ్య ధరల్లో విక్రయించారు.

రాంపురంలో అండర్‌పాస్ సబ్‌వే నిర్మాణానికి చర్యలు

» ఎన్‌హెచ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపురం కూడలిలోని రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) వద్ద అండర్‌పాస్ సబ్‌వే నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఎన్‌హెచ్-16 అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఎన్‌హెచ్-16 పీడీ ప్రభాత్ రంజన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి, తదితర అధికారులతో కలిసి పంచకర్ల రాంపురం జంక్షన్ వద్ద నిర్మించిన ఆర్‌వోబీని తిలకించారు. ఆరు లేన్ల జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పాదచారులు జంక్షన్‌ను క్రాస్ చేసేందుకు అనుకూలంగా నిర్మించిన ఈ ఆర్వోబీ అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. రాంపురం జంక్షన్‌లో ఆర్వోబీ నిర్మాణంతో స్థానికులు గ్రామానికి చేరుకునేందుకు రహదారి కష్టాలతో ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల ఆర్వోబీ వద్ద అండర్‌పాస్ సబ్‌వే నిర్మిస్తే ప్రజల ఇబ్బందులు కాస్త



రాంపురం కూడలిలో అధికారులతో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

తీరుతాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పంచకర్ల ఎన్‌హెచ్ అధికారులతో కలిసి సబ్‌వే నిర్మాణంపై సమీక్షించారు అండర్‌పాస్ సబ్‌వే నిర్మాణానికి సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, శాఖాపరమైన సహకారాన్ని అధికారులు అందజేయాలన్నారు. అనంతరం పంచకర్ల హైవే మార్గంలో పెందురి వైపు వచ్చే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల సర్వీస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పేదలకు అండగా పీ-4 విధానం

పేదలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం పీ-4 విధానాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం దాతలు, ప్రజల భాగస్వామ్యం (పీ-4) కార్యాచరణ ప్రణాళికకు అధికారులు సన్నద్ధత కావాలన్నారు. సుజాతనగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన పీ-4 విధానంపై నియోజకవర్గ పరిధిలోని పట్టణ, గ్రామీణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో దారిద్ర్య రేఖకు దిగువన గల కుటుంబాలను గుర్తించి పీ-4 పోర్టల్ ద్వారా వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకోసం అధికారులు సమన్వయం చేసుకుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న పది శాతం మంది అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందికి చేయూత అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. పేదలకు అండగా ఉండాలనుకునే దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలను సంప్రదించి పీ-4లో భాగస్వాములను చేయాలన్నారు. ఇందుకోసం మ్యాపింగ్ చేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి అనిత, హౌసింగ్ పీడీ సత్తిబాబు, జడ్పీ హేమవతి, పెందుర్తి, సబ్బవరం, పరవాడ ఎంపీడీవోలు గుండాల అప్పలరాజు, రమేశ్ నాయుడు, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన కార్పొరేటర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

స్టాండింగ్ కమిటీ సభ్యులను సత్కరించిన ఎమ్మెల్యే

గోపాలపట్నం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కమిటీ సభ్యులుగా విజయం సాధించిన పలువురు సభ్యులు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబును ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన కార్పొరేటర్‌లు దాడి వెంకట రమేశ్, రాపర్తి కన్నా, మొల్లిముత్యాల నాయుడును దుశ్శాలువాతో గణబాబు సత్కరించి అభినందనలు తెలియజేశారు.

నాతయ్యపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసే సత్తా కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఉందని టీడీపీ జిల్లా నాయకుడు గోపిశెట్టి గోపి అన్నారు. 69వ వార్డు పరిధి నాతయ్యపాలెంలో గురువారం టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు యర్రా మధులత, ఆర్.ముత్యాలు, ఇ.అప్పారావు, సీహెచ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయి జీతాలను చెల్లించాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు తక్షణమే బకాయిపడిన జీతాలను చెల్లించాలని కోరుతూ ఉక్కు యాజమాన్యానికి ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఇంటక్ హయాంలో సాధించుకున్న ఆర్థిక ప్రయోజనాలకు గండి పడిందని, వాటిని పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా టౌన్‌షిప్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న వారికి విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు.

కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదు

ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల్లో ఏ ఒక్కరినీ విధుల నుంచి తొలగించరాదని కార్మిక సంఘ నాయకులు యాజమాన్యాన్ని కోరుతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు రోజుకు 20 నుంచి 30 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కసారిగా తొలగించడంతో వారంతా కుటుంబాలతో సహా రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల యాజమాన్యం మానవత్వంతో ఆలోచించాలని కోరారు.

కంచరపాలెం పాఠశాలను యథావిధిగా కొనసాగించాలి

» విలీన నిర్ణయాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాలను ఆర్పీపేట పాఠశాలలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు గురువారం పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం పాఠశాల నుంచి కంచరపాలెం మెట్టు వరకు తమ పిల్లలతో కలిసి ర్యాలీగా



ధర్నాలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

వెళ్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రతినిధి, ఎస్ఎఫ్ఐ నాయకుడు సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం తక్కువ మంది పిల్లలున్న పాఠశాలలను సమీపంలో ఉన్న స్కూళ్లలో విలీనం చేయాలని, కానీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాల్లో 206 మంది విద్యార్థులు, పదిమంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విలీనం చేయడం దారుణమన్నారు. మండల విద్యాశాఖాధికారులు కావాలనే పాఠశాలను మూసివేయాలనే యోచనతో విలీనం చేశారని ఆరోపించారు. తక్షణమే కంచరపాలెం ప్రాథమిక పాఠశాల విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య

అగనంపూడి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య అన్నారు. బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్వాగతం పలకడంతో పాటు క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు విజ్ఞాన్‌పై పెట్టుకున్న విశ్వాసం, నమ్మకానికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దడం వల్ల 156 ప్రముఖ కంపెనీల్లో 1,852 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చోటుచేసుకుంటున్న





కార్యక్రమంలో మాట్లాడుతున్న లావు రత్తయ్య, పక్కన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

మార్పులకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. అతిథులుగా హాజరైన డిజైన్ ఇంజనీర్ చక్రవరి, టీసీఎస్ హెడ్ జి.శేఖర్‌లు మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రస్తుతం ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీఈవో శ్రీకాంత్, రెక్టార్ మధుసూదనరావు, ప్రిన్సిపాళ్లు సుధాకర్, వై.శ్రీనివాసరావు, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మల్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తల్లిపాల వారోత్సవాన్ని 58వ వార్డు పరిధి కోడిపందేల దిబ్బ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కోరమాండల్ కంపెనీ యజమాన్యం 90 మంది గర్భిణులకు పోషకాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ పొత్తబత్తుల శ్రీనివాసరావు, కోరమాండల్ సీఎస్ఆర్ ప్రతినిధి ఎస్.వెంకటరమణ, డాక్టర్ ఉదయ్‌కుమార్, కావ్య, రాజీవ్, యూనిట్ ఇన్‌చార్జి రాజేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: గ్రేటర్ 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొమ్మిడి రమణ మాట్లాడుతూ తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, బిడ్డలకు అవి సంపూర్ణ పోషకాహారాన్ని అందిస్తాయన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ రేవతి గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, వారికి పోషకాహారాన్ని అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

శభాష్ మల్కాపురం పోలీసులు

» అదృశ్యమైన ఓ బాలికను, ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి వెళ్లిపోయిన వివాహితను గంటల వ్యవధిలో పట్టుకున్న వైనం

మల్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన ఓ బాలికను, ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ వివాహిత ఆచూకీని గంటల వ్యవధిలో మల్కాపురం పోలీసులు కనుగొని అందరి మన్ననలు పొందారు. శ్రీహరిపురానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులపై అలిగి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే సాంకేతిక పరిజ్ఞానంతో రైల్వే స్టేషన్‌లో ఉన్న ఆ బాలికను పటుకుని స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం ఆ బాలిక తల్లిదండ్రులను పిలిచి బాలికను అప్పగించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే భర్తపై అలిగి ఇద్దరు పిల్లలతో సహా ఇంటి నుంచి బయటకు వచ్చేసిన ఓ వివాహితను విజయనగరంలో పట్టుకున్నారు. ఆమెను విచారించగా.. తన భర్త పని నిమిత్తం బయట ప్రాంతానికి వెళుతున్నాడని, వద్దని చెబుతున్నా వినకపోవడంతో మనస్తాపంతో ఇంటి నుంచి బయటకు వచ్చేసినట్టు పోలీసులకు తెలిపింది. దీంతో ఆ భార్యాభర్తలకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

వైభవంగా ముగిసిన ముత్యమాంబ ఉత్సవాలు

పెదగంట్యాడ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సీతానగరంలో 9 రోజుల పాటు నిర్వహించిన శ్రీముత్యమాంబ వార్షికోత్సవాలు గురువారం రాత్రితో వైభవంగా ముగిశాయి. అమ్మవారికి ఉదయం నుంచి అభిషేకాలు, పసుపుకుంకుమ పూజలు చేశారు. పెదగంట్యాడలోని వివిధ నిర్వాసిత కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. 75వవార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అమ్మవారికి వెండి పాదాలను బహూకరించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, కార్పొరేటర్ ఉరుకూటి చందు అమ్మవారి పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.సింహాద్రి, మెల్లి సింహాద్రి, ఎస్.శ్రీనివాసరావు, ఎన్.అప్పారావు, ఎన్.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్లు ఏజే స్టాలిన్, జనార్దన్‌లకు అభినందనలు తెలుపుతున్న సభ్యులు

విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లకు అభినందనలు

గాజువాక, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఏజే స్టాలిన్, టి.జనార్ధన్‌లను గాజువాక బ్యాంక్ కమిటీ సభ్యులు గురువారం సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఏడు వేల ఎనిమిది వందల కోట్ల టర్నోవర్‌తో బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తుందన్నారు. త్వరలో దక్షిణాది రాష్ట్రాల్లోనూ బ్యాంక్ శాఖలను ఏర్పాటు చేసి సేవలందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు యేల్లేటి శ్రీనివాసరావు, టి.శ్రీరామ్మూర్తి, జె.కొండలరావు, టి.సాంబమూర్తి, అప్పారావు, సాధూరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సోమునాయుడు



గొరపల్లి సోమునాయుడు

పెందుర్తి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి నియోజకవర్గ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎస్ఆర్ పురానికి చెందిన గొరపల్లి సోమునాయుడు నియమితులయ్యారు. ప్రజారాజ్యం నుంచి జనసేన పార్టీ వరకు ఆయన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అనుచరుడిగా గుర్తింపు పొందారు. తనను మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే పంచకర్లకు సోమునాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

క్రైం... crime news

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

వేపగుంట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): యువకుడిపై హత్యాయత్నం చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు గంటన్నర వ్యవధిలోనే పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి... వేపగుంట గంగిరెడ్డి కాలనీకి చెందిన బి.ప్రదీప్‌కుమార్ (22)కు మరికొందరితో విభేదాలున్నాయి. అతడు ఇంటి వద్ద ఉండగా బుధవారం రాత్రి ఏడు గంటల సమయంలో ధనకొండ చిన్నోడు(21), సీరం రాజేష్ (21), మొండి బ్రహ్మయ్య (21) బీరుబాటిల్‌తో దాడి చేసి, చంపేస్తామని బెదిరించారు. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ గోవింద్ గాయపడిన ప్రదీప్‌కుమార్‌కు చికిత్స చేయించి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఎస్.ఐ స్వామినాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని, వివరాలను సేకరించారు. గంటన్నర వ్యవధిలో నిందితులను పట్టుకుని, మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

భైరవస్వామి ఆలయంలో చోరీ

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక భైరవస్వామి ఆలయంలోని హుం డీల చోరీ జరిగింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆరాధనలు పూర్తిచేసిన తరువాత తాళాలు వేసి వచ్చిన అర్చకులు గురువారం ఉదయం ఆలయానికి వెళ్లే సరికి హుండీలు తెరచి ఉండ డాన్ని గమనించాడు. అక్కడి లోహపు త్రిశూలంతో హుండీ తాళాలను తెరచి నగదును తస్కరించినట్టు గుర్తించారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈఓ, పర్యవేక్షణాధికారి గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మజ్జివలస రేషన్ డీలర్ సస్పెన్షన్

భీమునిపట్నం (రూరల్) ఆగస్టు 08 (ఆంధ్రజ్యోతి) భీమిలి మండలం మజ్జివలస రేషన్‌డిపో డీలర్ బోని జ్యోతిని అధికారులు సస్పెండ్ చేశారు. రేషన్ దుకాణాన్ని సక్రమంగా తెరవడం లేదని గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన వార్తకు తహశీల్దార్ పైల రామారావు స్పందించారు పరిశీలనకు సీఎస్‌డీటీ కె.శ్రీనివాసరావును పంపించారు. ఆయన గురువారం డిపోను తనిఖీ చేశారు. నిల్వలో తేడా ఉన్నట్టు గుర్తించారు. బోర్డులో స్టాక్ వివరాలను నమోదు చేయలేదని తేల్చారు. సమయపాలన పాటించడం లేదని దీంతో డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసి సస్పెండ్ చేశామన్నారు.

ఐఐఎంను సందర్శించిన ఒడిశా గవర్నర్


గవర్నర్ హరిబాబుకు జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను గురువారం ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు సందర్శించారు. గంభీరంలోని శాశ్వత క్యాంపస్‌కు ఐఐఎం మారిన తరువాత తొలిసారి వచ్చారు. ఫ్యాకల్టీతో చర్చించారు. వర్సిటీ ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ఐఐఎం ఏర్పాటుకు చేసిన కృషిని వివరించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానం సాధించడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఐఐఎంలో విభాగాలు, కోర్సులను డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ గవర్నర్‌కు వివరించారు.

అప్పన్న సన్నిధిలో పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి


కప్పస్తంభం వద్ద పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామిని కేంద్ర మాజీ మంత్రి, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణ స్వామి గురువారం దర్శించుకున్నారు. ఆయనకు పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండప ప్రదక్షిణలు చేసిన తరువాత అంతరాలయంలో అర్చకులు మాజీ సీఎం గోత్రనామాలతో పూజలు చేసి, శేష వస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలు, అధికారులు ప్రసాదాలను అందజేశారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొమ్మాది, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 11వ తరగతిలో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఏదైనా గుర్తింపు పొందిన విద్యా సంస్థ నుంచి పదో తరగతి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అభ్యర్థులు ఈ నెల పదో తేదీలోగా కొమ్మాది జేఎన్‌వీలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి: ఎమ్మెల్సీ బొత్స

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): హార్బర్ సమీపంలోని వెల్డింగ్ దుకాణంలో సంభవించిన పేలుడులో మృతిచెందినవారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని శాసనమండలి విపక్షనేత బొత్ససత్యనారాయణ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

డబుల్ డెక్కర్ బస్సులు సింహాచలం తరలింపు

సాగర్‌నగర్, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): వసతి లేక డబుల్‌డెక్కర్ బస్సులను గురువారం సింహాచలం తరలించారు. పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల డిపోను సాగర్‌నగర్ బీచ్‌రోడ్డుకు ఆనుకుని ఏర్పాటు చేశారు. అక్కడ చార్జింగ్ సదుపాయం కల్పించారు. కానీ బస్సులు ఉంచేందుకు షెల్టర్ నిర్మించలేదు. వీటిని ఎక్కువ సమయం ఎండలో ఉంచకూడదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బస్సులను సింహాచలం తరలించారని తెలిసింది.

ప్రాజెక్టులకు భూ సేకరణ వేగవంతం చేయండి

కలెక్టర్ హరేంధిరప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మెట్రోరైలు, గ్యాస్‌లైన్ ప్రాజెక్టులకు భూ సేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు భూసేకరణతోపాటు పరిహారం త్వరగా అందించాలని సూచించారు. పెందుర్తి, నార్త్ సింహాచలంస్టేషన్ల మధ్యలో ఫ్లైవోవర్ నిర్మాణం, దువ్వాడ, సింహాచలం మధ్య చేపట్టాల్సిన పనులకు సంబంధించి భూ సేకరణలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలన్నారు. మెట్రోరైలు ప్రాజెక్టు ఫేజ్-1లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టాల్సిన పనుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్మాణ విలువలను రైల్వేచట్టం మేరకు పూర్తిచేయాలన్నారు. ఐవోసీ గ్యాస్ పైపులైన్ ఏర్పాటుకు జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ అధికారులతో కలిసి పనిచేయాలని ఆదేశించారు.నగర పరిధిలోని పనులకు కౌన్సిల్ అనుమతి పొందాలని, నరవ లో 100 శాతం భూసేకరణ పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్‌మాథుర్, భూసేకరణ అధికారులు, తహసీల్దార్లు, ఐవోసీ, మెట్రోరైలు, రైల్వే, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

ఏపీఎల్‌కు బ్రాండ్ ఇమేజ్ తేవడమే ధ్యేయం

» గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకటసుజయ్‌కృష్ణ రంగారావు


సమావేశంలో మాట్లాడుతున్న సుజయ్‌కృష్ణ రంగారావు

మధురవాడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)కు బ్రాండ్‌ఇమేజ్ తేవడమే ధ్యేయంగా మ్యాచ్‌లు నిర్వహిస్తామని ఏపీఎల్ సీజన్-4 గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్ కృష్ణరంగారావు తెలిపారు. పీఎంపాలెంలోని ఏసీఏవీడీసీఏ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న క్రికెట్ మ్యాచ్‌లపై ఆయన గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. సీజన్-4లో విజయవాడ సన్‌షైనర్స్, రాయల్‌ఆఫ్ రాయలసీమ, సింహాద్రి వైజాగ్‌లయన్స్, తుంగభద్ర వారియర్స్ అమరావతి రాయల్స్ కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్ జట్లు 21 మ్యాచ్‌లు ఆడుతాయన్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పౌర విమానయాన శాఖామంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, సినీనటుడు దగ్గుపాటి వెంకటేష్ హాజరవుతారన్నారు. సినీనటి ప్రగ్యా జైస్వాల్, సంగీత దర్శకుడు చరణ్ పాకాల లైవ్‌షో, లేజర్‌షో, డ్రోన్‌షో ఉంటాయన్నారు. మ్యాచ్‌లు వీక్షించేందుకు గేట్ నంబరు 15నుంచి అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. సోనీ చానల్‌తో పాటు ఓటీటీ ప్లాట్‌ఫారంలో మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. మొదటిసారిగా మ్యాచ్‌లకు డీఆర్ఎస్ సిస్టం అందుబాటులోకి తెచ్చామన్నారు. వచ్చే సీజన్‌లో విశాఖపట్నంతో పాటు మంగళగిరి, విజయవాడలో మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. సీజన్-4 ఏంథమ్‌సాంగ్‌ను ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు విడుదల చేశారు. సమావేశంలో ఏసీఏ సీఈఓ గిరీష్‌డోంగ్రే, వీడీసీఏ స్టేడియం ఇన్‌చార్జి జేకేఎం రాజు పాల్గొన్నారు.

నిరంతరం కష్టపడితేనే విజయం సొంతం

» అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మాకవరపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో నిరంతం కష్టపడితే విజయం సొంతమవుతుందని అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని తామరం పంచాయతీ పరిధిలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకుంటూ వుండాలని, విషయ పరిజ్ఞానంతోనే ఇంజనీరింగ్ విద్యలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఇంజనీరింగ్‌లో నైపుణ్యం పొందాలంటే ప్రయోగశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు మన అభివృద్ధిని ఆకాంక్షించే తల్లిదండ్రులను గౌరవించాలని, చేసే పనిపై ఏకాగ్రత ఉండాలన్నారు. మేధస్సును మెరుగు పరచుకోవడానికి ఆధ్యాత్మిక జ్ఞానం దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాంటే విజ్ఞాన నైపుణ్యం, భావ వ్యక్తీకరణ, వ్యక్తిత్వ వికాసం అవసరమని, ఇందుకు అనుగుణంగా తమ కళాశాలలో కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ ప్రొఫెసర్ (విశాఖ) పల్లంశెట్టి అమల్‌రాజ్, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీటీసీ ఎయిర్ టూర్ ప్యాకేజీ ప్రారంభం


వివరాలు వెల్లడిస్తున్న ప్రతినిధులు

అక్కయ్యపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ) వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక విమాన ప్యాకేజీని ప్రారంభించింది. అక్కయ్యపాలెంలోని ఓ హోటల్‌లో ఐఆర్‌సీటీసీ జాయింట్ జనరల్ మేనేజర్ డాక్టర్ క్రాంతి పి సావర్కర్ వివరాలు వెల్లడించారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, కేరళ, రాజస్థాన్, అండమాన్ దీవులకు ప్రత్యేక విమాన ప్యాకేజీని ప్రారంభించామన్నారు. సెప్టెంబరు 12 నుంచి 18 వరకూ విశాఖ నుంచి కేరళలోని కొచ్చి, మున్నార్, తేక్కడి, కుమారకోమ్, అనంతపద్మ నాభస్వామి ఆలయం టూర్ ఉంటుందన్నారు. 14 నుంచి 25 వరకూ విశాఖపట్నం నుంచి బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రికి టూర్ ఉంటుందని తెలిపారు. అక్టోబరు 9 నుంచి 18 వరకూ విశాఖ నుంచి జైపూర్, బికనీర్, జైసల్మేర్, ఓద్పూర్, ఉదయపూర్, మౌంట్ అ బూ, పుష్కర్, అజ్మీర్, నవంబరు 20 నుంచి 25 వరకూ పోర్ట్ బ్లెయిర్, రాస్, నార్త్ బే ఐలాండ్, హేవ్‌లాక్, నీల్ ఐలాండ్ టూర్ ఉంటుందని తెలిపారు. వివరాలకు 82814 95847, 9550166168, 92810 30748 నంబర్లలో సంప్రదించాలన్నారు. టూరిజం ఎగ్జిక్యూటివ్ సంఘమిత్ర పాల్గొన్నారు.

మూడు కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు

దేవరాపల్లి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి) మండలంలోని శ్రీరాంపురం వై.జంక్షన్ వద్ద గంజాయితో ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. బ్యాగును తనిఖీ చేయగా మూడు కిలోల గంజాయి లభ్యమైంది. నిందితులు కంచరపాలెం ప్రాంతానికి చెందిన చుక్కా కార్తీక్, సబ్బవరానికి చెందిన చిట్టి బోయిన ఎర్నిబాబుగా గుర్తించారు.

పేలుడు ఘటనపై ఎంపీ శ్రీభరత్ దిగ్భ్రాంతి

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్‌లో గురువారం జరిగిన గ్యాస్ సిలిండర్‌పేలుడు ఘటనపై ఎంపీ శ్రీభరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలి: సీపీ

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలో వినాయకచవితి నవరాత్రులు నిర్వహించే ఉత్సవకమిటీలు నిబంధనలు పాటించాలని సీపీ శంఖబ్రతబాగ్చి స్పష్టంచేశారు. కమిటీలతో గురువారం సమావేశం నిర్వహించారు. పందిళ్ల వద్ద విద్యుత్ వైర్లు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలను విద్యుత్ తీగల సమీపంలోకి వెళ్లడానికి వీల్లేకుండా చూడాలన్నారు. నిపుణులతోనే విద్యుత్ పనులు చేయించాలన్నారు. జీవీఎంసీ, విద్యుత్, పోలీస్‌శాఖల నుంచి అనుమతులు పొందడంతో పాటు నిర్దేశించిన రోజుల మేరకే ఉత్సవాలు నిర్వహించాలని, సూచించిన మార్గంలోనే నిమజ్జనం చేయాలన్నారు. మండపాల సమీపంలో బాణంచా పేల్చడం, నిల్వ ఉంచడం, బలవంతపు చందాలు వసూలు చేయడం, లౌడ్ స్పీకర్లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. అవసరమైతే 7995095799 నంబరుకు సంప్రదించాలని కోరారు.

సింహాచలేశుడ్ని దర్శించుకున్న రష్యన్లు


మాడవీధిలో రష్యన్లు

సింహాచలం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామిని గురువారం రష్యాకు చెందిన కొందరు పర్యాటకులు దర్శించుకున్నారు. అతి శీఘ్రదర్శనం క్యూలో స్వామిని దర్శించుకున్న తరువాత ఆలయంలోని శిల్ప సంపదను పరిశీలించారు. సింహగిరిపై నెలకొన్న రమణీయమైన దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించారు.

ఆభరణాల తనిఖీ వాయిదా

వరాహలక్ష్మీనృసింహస్వామికి భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తనిఖీలు వాయిదా పడింది. కడప జిల్లాకు చెందిన స్వచ్ఛంద సేవా కార్యకర్త ప్రభాకరాచారి అప్పన్న ఆభరణాల తూనికలు తేడాలున్నాయని, కొన్ని కనిపించడం లేదని, మరికొన్ని మార్పు చేశారని ఆరోపిస్తూ దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన దేవదాయ శాఖ మల్టీజోన్-1(కాకినాడ) రీజనల్ జాయింట్ కమిషనర్ హోదాలో ఈఓ వేంద్ర త్రినాథరావు, విజయనగరం డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ చైర్మన్‌గా ఐదుగురు సభ్యుల కమిటీని నియమించారు. ఆ కమిటీ ఈనెల 7, 8 తేదీలలో అప్పన్న ఆభరణాలు తనిఖీలు చేయనుందని ఈఓ ప్రకటించారు. కమిటీ గురువారం రాకపోవడంతో కార్యక్రమం వాయిదా పడింది.

సెంట్రల్ జైలు అధికారులపై విచారణకు ప్రభుత్వ ఆదేశం

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా కేంద్ర కారాగారంలో పనిచేసినపుడు విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించారని, భద్రతా లోపాలకు కారణమయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిది అధికారులపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గుంటూరు డీఐజీ(జైళ్లు) ఎం.వరప్రసాద్‌కు విచారణ బాధ్యతలు అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్.కృష్ణ కుమార్(జైలు సూపరింటెండెంట్), ఎం.వెంకటేశ్వర్లు(అడిషనల్ సూపరింటెండెంట్), కె.జవహర్ బాబు(డిప్యూటీ సూపరింటెండెంట్)తో పాటు జైలర్లు సీహెచ్.శ్రీనివాస్, పి.కుశకుమార్, ఆర్.చిన్నారావు, ఐ.మురళి, ఏ.ఈశ్వరరావు, టి.దుర్గారావు గతంలో విశాఖపట్నం జైలులో పనిచేశారు. దుష్ప్రవర్తన, నిర్లక్ష్యం, ఉద్దేశ పూర్వకంగా నిబంధనలు ఉల్లంఘించడం వంటి ఆరోపణలు వచ్చాయి. పైగా జైలులో భద్రతాలోపాలను కూడా అధికారులు గుర్తించారు. దీనిపై వారికి ఛార్జి మెమోలు ఇచ్చి వివరణ కోరారు. అందులో ఒక్క జైలు సూపరింటెండెంట్ కృష్ణకుమార్ మాత్రమే ప్రభుత్వానికి సమాధానం ఇచ్చారు. దానిపై ఉన్నతాధికారులు సంతృప్తి చెందలేదు. మిగిలిన వారు మెమోపై స్పందించలేదు. దాంతో ప్రభుత్వం వారిపై విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలకు సిఫారసు చేస్తూ విచారణ బాధ్యతలను గుంటూరు డీఐజీ వరప్రసాద్‌కు అప్పగించింది.

చేనేత కళాకారులకు సత్కారం


చేనేత కళాకారులను సత్కరిస్తున్న కలెక్టర్

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాలోని చేనేత కళాకారులను కలెక్టర్ ఎంఎన్. హరేంధిప్రసాద్ గురువారం సత్కరించారు. కళాకారులు కె.చినబాబు, చంద్రరావు, ఆనందరావుకు జ్ఞాపిక అందజేశారు. అనంతరం వారు కలెక్టర్‌కు చేనేత వస్త్రాలు బహూకరించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఏడీ వి.పద్మ, అధికారులు పాల్గొన్నారు.

'హాస్టల్స్‌లో మెనూను పక్కాగా అమలుచేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బీసీ సంక్షేమ వసతిగృహాల్లో మెనూ పక్కాగా అమలుచేయాలని ఇన్‌చార్జి బీసీ సంక్షేమశాఖాధికారి కె.రామారావు పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో గురువారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్, హాస్టల్ వార్డెన్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వసతి గృహాల్లో ఖాళీ సీట్లను తక్షణమే భర్తీ చేయాలన్నారు. అడ్వైజరీకమిటీలతో అప్రూవల్ చేయించాలన్నారు. మెనూ అమలులో ఇబ్బందులు లేకుండా చూడాలని, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. హాస్టల్స్‌లో ట్యూటర్స్ నియామక ప్రక్రియను చేపడతామన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించకూడదన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాప్సీ ఉపాధ్యక్షుడిగా కిశోర్‌కుమార్


కిశోర్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫ్యాప్సీ) ఉపాధ్యక్షునిగా చెరుకుమల్లి కిశోర్‌కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు కార్యదర్శి పి.వైదేహి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన భారత్, థాయ్‌లాండ్ మధ్య ఉమ్మడి వెంచర్, 2స్టార్ ఎగుమతి సంస్థ శాండీ బే సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టర్, మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా పనిచేశారు.